సాక్షి 24|7

శ్రీకాకుళం

శనివారం 19-8-2017

అద్‌గది సంగతి..!

- శిథిలావస్థలో ప్రభుత్వ భవనాలు

సాక్షి ఫోకస్

-8,9లో



కాశీబుగ్గ: శిథిల భవనంలో పిల్లల ఆటలు

వీరీ వీరీ గుమ్మడి పండు..

వీరి జాడేదీ?





- జిల్లా సమస్యలు గాలికొదిలేసిన మంత్రులు
- 'వంశధార' భగ్గుమంటున్నా కనిపించని కలమట
- అధికార పార్టీ ఎమ్మెల్యేలకు నంద్యాలే ముద్దు!
- అక్కడే ఎన్నికల ప్రచారంలో బిజీ

పొలం మడుల్లో నిర్వాసితులు రక్తాశ్రువులు చిందిస్తున్నారు. అమాత్యులకు వారి కన్నీరు కనిపించడం లేదు. సాయం అందడం లేదంటూ వందలాది మంది నిస్సహాయంగా రోదిస్తున్నారు. అధికార పార్టీ నేతలకు వారి రోదన వినిపించడం లేదు. గడప దాటడానికి పోలీసుల అనుమతి కావాలని ఆంక్షలు పెట్టి హక్కులు కాలరాస్తుంటే.. 'మీ అభివృద్ధి కోసమే పార్టీ మారా' అని చెప్పిన నాయకుడు ఏ దిక్కున ఉన్నాడో కానరావడం లేదు. వంశధార నిర్వాసితుల బాధలు పట్టని టీడీపీ నేతలు నంద్యాల ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్నారు. పోలీసులు లాఠీలతో తలలు పగలగొడితే నేతలు తమ నిర్లక్ష్యంతో నిర్వాసితుల గుండెలు బద్దలుగొడుతున్నారు.

సాక్షి ప్రతినిధి శ్రీకాకుళం:

వారం రోజులుగా వంశధార భగ్గుమంటుంటే జిల్లా మంత్రులు అచ్చెన్నాయుడు, కళావెంకటరావే కాదు స్థానిక ఎమ్మెల్యే కలమట వెంకటరమణ సహా అధికార పార్టీ ఎమ్మెల్యేలకు 'నంద్యాల ఎన్నికలే' ప్రధానమయ్యాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చివరి నిర్వాసితుడు

- మిగతా 2లో

వానందం!



ఆమదాలవలసలో వాన కురుస్తున్న దృశ్యం

- రెండు రోజులుగా పెరిగిన వానలు
- ఆనందంలో అన్నదాతలు

శ్రీకాకుళం పాతబస్టాండ్:

జిల్లా అంతటా రెండు రోజులుగా వానలు విరివిగా కురుస్తున్నాయి. ఈ వానలతో రైతుల్లో ఆనందం నెలకొంది. రెండు నెలలుగా జిల్లాలో అనుకూల వర్షాలు కురవలేదు. మధ్యలో అప్పుడప్పుడు జల్లులు పలకరించినా, అవి కొన్ని ప్రాంతాలకే పరిమితం కావడంతో రైతులకు ఆశించిన ప్రయోజనం లేకపోయింది. దీంతో ఈ ఏడాది ఖరీఫ్ ఆలస్యంగా మొదలైంది. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిశాయి. ఈ వానలు నాట్లకు ఉపయోగపడతాయని రైతులంటున్నారు.

శ్రీకాకుళం నియోజకవర్గంలో శుక్రవారం వేకువజాము నుంచి వాన కురుస్తూనే ఉంది. మధ్యాహ్నానికి కాసింత ఎక్కువైంది. ఎచ్చెర్ల మండలంలో కూడా అన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. ఉదయం ఒక మోస్తరుగా మొదలైనా తర్వాత

- మిగతా 2లో

కాటేస్తున్న కిడ్నీ భూతం

- నందిగాంలోని కొండ ప్రాంతాల్లో వ్యాధి విజృంభణ

- 7లో

అడ్డొస్తే అంతే..!

- నిర్వాసితులపై దూకుడుగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వం
- పచ్చని పంట పొలాలు ధ్వంసం
- అడ్డు వచ్చిన వారిపై లాఠీ జులుం



నత్తనడకన సాగుతున్న స్పిల్‌వే, హెడ్ రెగ్యులేటర్ పనులు

హిరమండలం:

వంశధార రిజర్వాయర్ నిర్మాణ విషయంలో ప్రభుత్వం దూకుడు పెంచుతోంది. అడ్డు వచ్చిన వారిని ఎలాగైనా అణచి వేయాలని చూస్తోంది. పోలీసు బలగాల సాయంతో పనులు చేస్తోంది. క్షేత్ర స్థాయిలో నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా, వారి అభ్యంతరాలను, అభ్యర్థనలను పట్టించుకోకుండా

మిగతా 2లో



శ్రావణ లక్ష్మి నమోస్తుతే..



కొయ్యరాళ్లుకూడలి వద్ద దుర్గాదేవి ఆలయంలో అలంకరణలో అమ్మవారు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రావణ శుక్రవారం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. అమ్మవారిని శ్రావణ లక్ష్మిగా అలంకరించి అర్చనలు చేశారు. జిల్లాలోని ప్రముఖ ఆలయాలతో పాటు చిన్న చిన్న ఆలయాల్లోనూ శ్రావణ పూజలు ఘనంగా నిర్వహించారు.

పంతులపేట పాఠశాలకు జాతీయ అవార్డు

ఆమదాలవలస:

మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డు పంతులపేట గ్రామంలోని పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాలకు జాతీయ స్థాయి స్వచ్ఛభారత్ అవార్డు లభించింది. ఈ అవార్డు కింది రూ.50 వేల నగదు బహుమతిని పాఠశాలకు అందించనున్నట్లు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు అందాయి. గతంలో కేంద్ర బృందం పర్యటనకు వచ్చినప్పుడు పాఠశాల పరిసరాలు, విద్యార్థుల సంఖ్యను పరిశీలించి వెళ్లారు. అప్పట్లో ఈ పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి కృషి వల్లే ఈ అవార్డు లభించినట్లు మున్సిపల్ కమిషనర్ బి.రాము తెలిపారు.

వీరీ వీరీ గుమ్మడి పండు.. వీరి జాడేది?

▶మొదటిపేజీ తరువాయి

వరకూ పరిహారం చెల్లించాకే వంశధార ప్రాజెక్టు పనులు పునఃప్రారంభిస్తామని గత జనవరి నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహా జిల్లాకు చెందిన అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు చెబుతూ వచ్చారు. జనవరి 22వ తేదీన జరిగిన విధ్వంసం ఒక దురదృష్టకర సంఘటన అని, నిర్వాసితులకు క్షమాపణ చెబుతున్నానని ముఖ్యమంత్రి ప్రకటించిన సంగతీ అందరికీ తెలుసు. ఇదంతా చూసి... తమ సమస్యలు పరిష్కారమవుతాయని నిర్వాసితులు ఆశపడ్డారు. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ వారి మాటలు నీటిమూటలేనన్న విషయం గ్రహించారు. యూత్ ప్యాకేజీ ఇస్తామంటూ ఊరించినా ఆ జాబితాలో అర్హుల కంటే అధికార పార్టీ నాయకులు, వారి అనుచరుల పేర్లే ఎక్కువగా ఉండడంతో అసలు విషయాన్ని తెలుసుకున్నారు.

దీంతో ఈనెల 2వ తేదీన హిరమండలం వద్ద స్పిల్ వే, హెడ్ రెగ్యులేటరీ పనులను నిర్వాసితులు అడ్డుకున్నారు. తాము ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని, తమ సమస్యలు పరిష్కరించిన తర్వాతే పనులు చేసుకోవాలని కాంట్రాక్టర్లకు తెగేసి చెప్పారు. దీంతో పనులు నిలిచిపోయాయి.

కనిపించని కలమట...

నిర్వాసితులే తనకు ముఖ్యమని ఇన్నాళ్లూ ఊకదంపుడు ప్రసంగాలిచ్చిన ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఇప్పుడు కనిపించకుండా పోయారు. నిర్వాసితుల సమస్యలు నెలకొన్న హిరమండలం, కొత్తూరు మండలాలు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పాతపట్నం నియోజకవర్గం పరిధిలోనే ఉన్నాయి. ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిరోజుల్లో నిర్వాసితుల సమస్యను తనకు అనుకూలంగా మలచుకోవడంలో ఆయన విజయవంతమయ్యారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ప్రాజెక్టు వద్ద ఆమరణ దీక్షకైనా సిద్ధమని, అప్పటికీ ఫలితం లేకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కూడా ఆయన ప్రకటించారు. తీరా టీడీపీలోకి ఫిరాయించిన తర్వాత ఆయన వైఖరిలో మార్పు వచ్చిందని నిర్వాసితులు వాపోతున్నారు. తమ భయాన్ని ఆయన 'క్యాష్' చేసుకున్నారనే విమర్శలు వారి నుంచి వినిపిస్తున్నాయి. వంశధార నిర్వాసితుల ఆందోళన మళ్లీ ప్రారంభమయ్యేసరికి ఎమ్మెల్యే కలమట నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. ఆయనకు పార్టీ అధినేత నంద్యాల 20వ వార్డు బాధ్యతలు అప్పగించడంతో దాన్ని సాకుగా చూపించి నిర్వాసితులకు ముఖం చాటేశారనే ఆరోపణలు ఉన్నాయి.

తూతూమంత్రంగా సమీక్ష...

నంద్యాల బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబే ఈనెల 6వ తేదీన స్పందించి కలమటను వంశధార ప్రాజెక్టు వద్దకు వెళ్లాలని ఆదేశించారనే ప్రచారం జరిగింది. తీరా నిర్వాసితుల దగ్గరకు వెళ్లాల్సిన కలమట.. 7వ తేదీ సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టరు, ఎస్పీల సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి నిర్వాసితుల్లో తమ అనుచరులనే ఈ సమావేశానికి రప్పించి తూతూమంత్రంగా ముగించారు. ఆ తర్వాత నిర్వాసిత గ్రామాలకు వెళ్లకుండా సొంతూరు కొత్తూరు దగ్గరి మాతలలో ఒక్కరోజు గడిపి మళ్లీ నంద్యాల తిరిగి వెళ్లిపోయారు. ఈ తర్వాత కాలంలో పోలీసు బలగాలను భారీ సంఖ్యలో మోహరించి నిర్వాసితుల పొలాలను ధ్వంసం చేస్తున్నా ఆయన నుంచి ఒక్క ప్రకటన కూడా రాలేదు. మూడు రోజులు వేచిచూసినా కలమట నుంచే కాదు జిల్లాకు చెందిన మంత్రులు, అధికార పార్టీకి మరే నాయకుల నుంచి భరోసా లేకపోయింది. దీంతో చివరకు ఈనెల 16వ తేదీన నిర్వాసితులే పొలాలను ధ్వంసం చేస్తున్న పొక్లెయిన్లను అడ్డుకున్నారు. కొంత మంది ఆవేశంతో పొక్లెయిన్ అద్దాలను పగులగొట్టారు. నిలువరించడానికి వచ్చిన పోలీసులపై బురద, రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. చేతికి దొరికిన నిర్వాసితులను మహిళలను సైతం చితక్కొట్టి వ్యానుల్లోకి ఎక్కించారు. తర్వాత మహిళలను వదిలేసినా మిగతా 28 మందిపై కేసులు బనాయించారు. నిందితులైన నిర్వాసితులు ప్రస్తుతం రిమాండులో ఉన్నారు.

నిర్వాసితులపై కేసులు...

పొక్లెయిన్లను అడ్డగించిన నిర్వాసితులపై హిరమండలం పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. హత్యాయత్నం, నేరపూరిత కుట్ర, ప్రమాదకరమైన ఆయుధాలతో దాడి చేసి గాయపర్చడం, చట్టాన్ని ఉల్లంఘిస్తూ అడ్డగించడం, ప్రభుత్వాస్తుల ధ్వంసం వంటి నేరాలు మోపారు. ఈ కేసుల్లో ఇప్పటికే అరెస్టయిన 28 మందే గాకుండా మరికొంత మంది కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ నిందితుల్లో ఎక్కువ మంది గార్లపాడు, పాడలి, దుగ్గుపురం, తులగాం నిర్వాసిత గ్రామాలకు చెందిన వారు. ఈ దాడి ఘటన తర్వాత అదనంగా బలగాలను రప్పించి నిర్వాసిత గ్రామాలకు సమీపంలో పోలీసులు మోహరించారు. నిత్యావసర సరుకుల కోసమో, మరేదైనా అవసరానికో ఊళ్ల నుంచి వచ్చిన నిర్వాసితులను ఆరా తీస్తున్నారు. వారి ఫోన్లతో నిర్వాసిత నాయకులకు, కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి ఫోన్ చేయిస్తున్నారు. సిగ్నల్స్ ఆధారంగా వారికి వల వేయాలనే ప్రయత్నంలో పోలీసులు నిమగ్నమయ్యారు. నిర్వాసితులను పరామర్శించడానికి జిల్లా కేంద్రం నుంచి వెళ్లాలనుకున్న విపక్ష నాయకులను, న్యాయవాదులను ఎక్కడికక్కడకే పోలీసులు నిలువరిస్తున్నారు.

అధికార పార్టీ నాయకుల తీరిదీ..

జిల్లా మంత్రిగా ఇటీవల వరకూ జలవనరుల శాఖ, వంశధార అధికారులు, రెవెన్యూ అధికారులతో వరుస సమీక్షలతో హడావుడి చేసిన కింజరాపు అచ్చెన్నాయుడు నెల రోజులుగా కర్నూలు జిల్లాలో నంద్యాలకే పరిమితమైపోయారు. గత నెల 30వ తేదీన టెక్కలిలో పోలీసు సర్కిల్ కార్యాలయం ప్రారంభానికి, మళ్లీ ఈనెల 9వ తేదీన పాతపట్నంలో జరిగిన గిరిజన ఉత్సవానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్లిపోయారు. కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్నంత మాత్రాన నంద్యాల ఎన్నికలపై దృష్టి పెట్టి సొంత జిల్లా ప్రజల సమస్యలను గాలికొదిలేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాకు మరో మంత్రి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకటరావు తొలినుంచీ వంశధార నిర్వాసితుల సమస్యలు పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఆయన కూడా నెలలో రెండు రోజులు రాజాంలో క్యాంపు కార్యాలయానికి లేదా ఎచ్చెర్లలో మరేదైనా కార్యక్రమానికి తప్పితే మరో సమస్యలను పట్టించుకున్న దాఖలాల్లేవు. ఈనెల 1వ తేదీకే శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఇక్కడే తరగతులు నిర్వహిస్తామని ఏడాది క్రితం నుంచి ఊదరగొట్టినా చివర్లో చేతులెత్తేశారనే విమర్శలు వినపిస్తున్నాయి. ఇప్పుడు ట్రిపుల్ ఐటీ కన్నా కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలపైనే ఆయన దృష్టి పెట్టారు మరి!

జిల్లాలో మరో ముఖ్య నాయకుడు, ప్రభుత్వ విప్ కూన రవికుమార్ కూడా నంద్యాల ఎన్నికల ప్రచారంలోనే తలమునకలై ఉన్నారు. ఆయన హామీ ఇచ్చిన ఆమదాలవలస షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం ఎంతవరకూ వచ్చిందో రైతులకే ఎరుక! ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ కూడా కొద్దిరోజులుగా విజయవాడ, నంద్యాల మధ్య చక్కర్లు కొడుతున్నారే తప్ప కిడ్నీవ్యాధిగ్రస్తుల సమస్యలను పట్టించుకోవట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏవో కొన్ని కారణాల రీత్యా పలాస ఎమ్మెల్యే జీఎస్ఎస్ శివాజీ, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ప్రస్తుతానికి జిల్లాలోనే ఉండిపోయారు.

అడ్డొస్తే అంతే..!

▶మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఇలా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో నిర్వాసితులు కూడా తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి మళ్లీ సమయం రాదని భావిస్తున్నారు. ఇప్పుడు ఆందోళన చేయకపోతే తమ సమస్యలు శాశ్వతంగా ఉండిపోతాయని భయపడుతున్నారు.

వచ్చే ఖరీఫ్ వరకు అవకాశం ఉన్నా ..

రిజర్వాయర్ నిర్మాణ పనులు వచ్చే ఖరీఫ్‌కు పూర్తి చేసి సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్నా.. ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ఆలోచించి 2018 జనవరి 5 నాటికి పూర్తి చేయాలని చూస్తోంది. ఈ ఖరీఫ్‌కే సాగునీరు అందిస్తామని చెప్పినా ఆ మేరకు పనులు చేయలేకపోయారు. దీంతో నిర్వాసిత గ్రామాల వారు పంటలు వేసుకున్నారు. డిసెంబర్‌లో పంటలు చేతికొచ్చేస్తాయి. జనవరిలో సొంత గ్రామాల్లో సంక్రాంతి జరుపుకుని ఆ గ్రామాలను ఖాళీ చేయాలని వారు భావించారు. కానీ ప్రభుత్వం మాత్రం వారి మనోభావాలకు వ్యతిరేకంగా పని చేస్తోంది. రైతు కళ్ల ముందే పొలాన్ని ధ్వంసం చేయడానికి పూనుకుంటోంది.

భయాందోళనలో నిర్వాసితులు



నిర్వాసిత గ్రామాల రహదారుల్లో మోహరించిన పోలీసు బలగాలు

పన్నెండు రోజులుగా వంశధార నిర్వాసితులు పోలీసు పహారా మధ్యనే బతుకుతున్నారు. కనీసం సమస్యలు చెప్పుకునేందుకు అధికారులను కలిసే వీలు కూడా లేకుండా జీవిస్తున్నారు. గ్రామాల నుంచి బయటకు వస్తున్న వారిని అరెస్టు చేస్తుండడంతో ఏం చేయాలో తెలీక సతమతమవుతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు పెట్టి నాట్లు వేస్తే బలవంతంగా నాశనం చేస్తున్న వైనంపై కుమిలిపోతున్నారు.

నత్తనడకన ప్రాజెక్టు పనులు

వాస్తవానికి ప్రభుత్వం చెబుతున్నట్లు వంశధార రిజర్వాయర్ పనులేవీ అంత చురుగ్గా సాగడం లేదు. జనవరి 5 నాటికి ప్రాజెక్టు ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైనా పనులు మాత్రం అప్పటికి పూర్తయ్యేలా కనిపించడం లేదు. స్పిల్‌వే పనుల్లో భాగమైన హెడ్ రెగ్యులేటర్, లింక్ కెనాల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో జరగడమే లేదు. హెడ్ రెగ్యులేటర్ పనులకు సుమారు 70 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు ఇంకా చేయాల్సి ఉంది. అలాగే లింక్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా వానలు పడుతుండడంతో ఆలస్యమవుతోంది.



దుగ్గుపురం నిర్వాసిత గ్రామం

తులగాం గెడ్డ, గార్లపాడు సమీపంలో రెండు గట్ల మధ్య ఖాళీలను కలిపేందుకు సుమారు 24 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి సేకరించాల్సి ఉంది. దీంతో పాటు రాతి కట్టడాల పనులు, 0 నుంచి 750 వద్ద గట్టు పనులు చేయాల్సి ఉంది. ఇవన్నీ నాలుగు నెలల్లో పూర్తవుతాయో లేదో వేచి చూడాలి.

వానందం!

▶ మొదటిపేజీ తరువాయి

వాన ఊపందుకుంది. నరసన్నపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లోనూ వర్షం కురిసింది. లోతట్టు పొలాల్లో నీరు అధికంగా చేరింది. సాగునీటి కాలువల్లో నీటి ప్రవాహం పెరిగింది. శివారు కాలనీల్లో నీరు చేరడంతో స్థానికులు అవస్థలు పడ్డారు. టెక్కలి నియోజకవర్గంలో వేకువజామున 3 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తేలికపాటి జల్లులు కురిశాయి. పలాస నియోజకవర్గంలో వేకువ జాము నుంచి భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి మున్సిపాలిటీలో పంట పొలాలు, చెరువులు, బావులు నిండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కంచిలి, సోంపేట మండలాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. మిగతా మండలాల్లో ఒక మోస్తరు వాన కురిసింది. ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస పట్టణం, మండలం, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండలాల్లో ఉదయం అంతా చిరు జల్లులు కురవగా, సాయంత్రం సమయంలో భారీ వర్షం కురిసింది. పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని ఎల్ఎన్‌పేట, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు, పాతపట్నం మండలాల్లో ఒక మోస్తరు వాన కురిసింది. పాలకొండలోనూ అదే పరిస్థితి. రాజాం నియోజకవర్గ పరిధిలోని రాజాం, రేగిడి, సంతకవిటి, వంగర మండలాల్లో శుక్రవారం ఉదయం నుంచి పడుతూ ఆగుతూ భారీ వర్షం కురిసింది. బొద్దురు, రాజాం, రామరాయిపురం తదితర గ్రామాల వద్ద రోడ్లపై నీరు ప్రవహించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

కష్టనష్టాలతో కూడుకున్నది పోలీసు వృత్తి

- క్రమశిక్షణతో ట్రైనింగ్ చేయాలి
- ఎస్పీ సి.ఎం.త్రివిక్రమవర్మ
- కొత్త కానిస్టేబుల్స్‌కు శిక్షణ ప్రారంభం



కొత్త కానిస్టేబుల్స్‌తో ప్రతిజ్ఞ చేయిస్తున్న అడిషనల్ ఎస్పీ ఎస్.కె.షెరీనాబేగం

పాతశ్రీకాకుళం: కష్టనష్టాలతో కూడుకున్నది పోలీసు ఉద్యోగమని ఎస్పీ సి.ఎం.త్రివిక్రమవర్మ అన్నారు. పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ప్రతి విషయం కానిస్టేబుల్ ద్వారానే ఉన్నతాధికారులకు తెలుస్తోందన్నారు. రూరల్ మండలంలోని మునసబుపేటలో పోలీస్ ట్రెనింగ్ సెంటర్‌లో కొత్త కానిస్టేబుల్స్‌కు శుక్రవారం ట్రైనింగ్ ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ 35 సంవత్సరాలు డిపార్ట్‌మెంట్‌లో కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన తర్వాత ఏదో ఒక స్టేషన్‌లో ఉద్యోగం చేయాల్సి వస్తోందన్నారు. అలాంటప్పుడు గ్రామాలను దత్తత తీసుకొని పనిచేయాల్సి వస్తోందన్నారు. ట్రెనింగ్ క్రమశిక్షణతో చేయాలని, ట్రెనింగ్‌లో 8 సబ్జెక్టులు ఉంటాయన్నారు. ఇప్పటికే ట్రెనింగ్‌కు సంబంధించి అన్ని వసతులు పూర్తిచేసినట్టు తెలిపారు. ట్రెనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ అడిషనల్ ఎస్పీ ఎస్.కె.షెరీనాబేగం మాట్లాడుతూ ప్రతి జిల్లాలోని ట్రైనింగ్ సెంటర్‌లపై ట్రైనింగ్ ఐజీ సంజయ్ దృష్టి పెట్టారన్నారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాలు మేరకు అన్ని ట్రెనింగ్ సెంటర్లలో ఒకే సిలబస్‌ను అందిస్తున్నట్టు చెప్పారు. అనంతరం ట్రైనింగ్‌కు హాజరైన పీసీలచే ఇక్కడ ఆవరణలో 500 మొక్కలు నాటించారు. ఇప్పటికే ఈ ట్రైనింగ్ సెంటర్ నుంచి 4 బ్యాచ్‌లు వెళ్లాయని, ఇది 5వ బ్యాచ్ అన్నారు. ప్రస్తుతం శిక్షణకు గుంటూరు నుంచి 63 మంది, ఈస్ట్ గోదావరి నుంచి 80 మంది, విశాఖ రూరల్ నుంచి 102 మంది హాజరయ్యారని వీరికి 9 నెలలు శిక్షణ ఉంటుందన్నారు. అదేవిధంగా అవుట్‌డోర్ శిక్షణలో భాగంగా స్కాడ్‌డ్రిల్, ఫైరింగ్, గేమ్స్ ఇన్‌డోర్ శిక్షణలో 8 సబ్జెక్టులు ఉంటాయన్నారు. అందులో ఫ్రెండ్లీపోలీస్, లా సబ్జెక్టు, కమ్యూనిటీ పోలీసింగ్‌లో తర్ఫీదు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భార్గవరావునాయుడు, సీఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.



పాల్గొన్న కొత్త కానిస్టేబుల్స్



మొక్కలు నాటుతున్న దృశ్యం

సారాతో నలుగురి అరెస్టు



సారాతో నిందితులు

పాలకొండ: పాలకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నలుగురు సారా తయారీదారులను అరెస్టు చేశామని ఎక్సైజ్ సీఐ టీవీఆర్ మూర్తి తెలిపారు. సీతంపేట మండలం కుసుమగూడలో శుక్రవారం దాడులు చేసి గేదెల కామేశ్వరరావు, మల్లిక నరేష్, ఆరిక సోంబాబు, బిడ్డిక చిన్నారావును అరెస్టు చేశామని చెప్పారు.వీరి వద్ద నుంచి 40 లీటర్లు సారా స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ దాడుల్లో తనతో పాటు ఎస్సై కుమార్, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. నిందితులను స్థానిక కోర్టులో హాజరుపరిచామన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

రణస్థలం: కమ్మసిగడాం పంచాయతీ యాగాటిపాలెం గ్రామానికి చెందిన చెవులపల్లి రామారావు(32) లారీ ఢీకొని మృతి చెందాడు. రణస్థలంలో ఏటీఎంలో నగదు విత్‌డ్రా చేసేందుకు శుక్రవారం రాత్రి 7.45 గంటల సమయంలో యాగాటిపాలెం నుంచి రామారావు ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. నడుకుదిటిపాలెం జంక్షన్ వద్ద రణస్థలం వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఇతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న సబ్బి మహాలక్ష్మికి గాయాలు కావడంతో 108లో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారని జె.ఆర్.పురం పోలీసు స్టేషన్ ఇన్‌చార్జి కె.హేమసుందర్ తెలిపారు. మృతుడు స్థానిక యూబీ కంపెనీలో తాత్కాలిక కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య సునీత, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

22న క్యాంపస్ ఇంటర్వ్యూలు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 22న క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్ చెప్పారు. కళాశాలలో శుక్రవారం ఆయన వివరాలు వెలడించారు. ఫైజల్ ఇండియా మల్టీనేషనల్ కంపెనీ ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తుందని తెలిపారు. 2016–17 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి చేసిన వారు అర్హులుగా చెప్పారు. కనీసం 60 శాతం మార్కులు ఉండాలని పేర్కొన్నారు. డీఈఈఈ, డీఈసీఈ, డీఎంఈ, డీసీహెచ్‌ఈ బ్రాంచ్‌ల్లో డిప్లమా పూర్తి చేసిన వారు అర్హులు కాగా, డి.ఫార్మశీలో డిప్లమా పూర్తిచేసిన వారికి సైతం అవకాశం ఉంటుందని అన్నారు. 22లోపు ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ పి.మురళీకృష్ణకు దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుందని తెలిపారు.

బ్లాక్ లిస్టులో ఆరు రైస్ మిల్లులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: గత ఏడాది మిల్లింగ్‌కు పంపిన ధాన్యంను దుర్వినియోగ పర్చినందుకు జిల్లాలో ఆరు రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టామని జిల్లా పౌర సరఫరాల కార్పొరేషన్ డీఎం రాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక నుంచి ఈ మిల్లులకు కష్టమ్స్ మిల్లింగు కోసం ధాన్యం ఇవ్వబడదని పేర్కొన్నారు. కోటబొమ్మాళి మండలంలోని తర్లిపేటలో ఉన్న ప్రేమ ఇండస్ట్రీస్, వజ్రపుకొత్తూరు మండలంలోని పాతటెక్కలిలోని శ్రీవెంకటేశ్వర మోడరన్ రైస్‌మిల్లు, నందిగాం మండలంలో పాలవలసలోని సాయిదుర్గ మోడరన్ రైస్ మిల్లు, దిమిలాడలోని శివ కృష్ణ మోడరన్ రైస్‌మిల్లు, వీరఘట్టంలోని స్వామి అయ్యప్ప రైస్ మిల్లు, సారవకోట మండలంలోని బుడితిలో శ్రీలక్ష్మి మోడరన్ రైస్‌మిల్లులను బ్లాక్ లిస్టులో ఉంచామని తెలిపారు.

గొర్రెల కాపరిపై కొట్లాట కేసు

కాశీబుగ్గ: పలాస మండలం లొద్దభద్ర గ్రామానికి చెందిన సరుకు మోహన్ రావుపై కొట్లాట కేసు నమోదు చేశామని కాశీబుగ్గ ఎస్‌ఐ కె.వి.సురేష్ తెలిపారు. ఈ గ్రామానికి చెందిన మోహన్‌రావు, బద్రి సింహాచలం ఇరువురు గొర్రెల మందలను మేతకు తీసుకెళుతుండగా రెండు గొర్రెల మందలు కలిసిపోయాయి. ఈ నేపథ్యంలో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో మోహన్‌రావు తనను కర్రతో కొట్టాడని సింహాచలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు

అరసవల్లి: జిల్లాలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన వంటపాత్రలను ఆయా పంచాయతీ నిధుల నుంచి కొనుగోలు చేసి ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావు ఆదేశించారు. స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఇవోపీఆర్డీలతో శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో వంట పాత్రల కొనుగోలు చేపట్టాలని, ఇందులో ఎటువంటి అక్రమాలు లేకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పంచాయతీల్లో ఎక్కడా ఇబ్బందులు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కాలువల్లో పూడికల తొలగింపు చర్యలను వేగవంతం చేయాలన్నారు. అలాగే జియోట్యాగింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మూడు డివిజన్లకు చెందిన పంచాయతీ అధికారులు, ఇవోపీఆర్డీలు పాల్గొన్నారు.

ఇద్దరు వీఆర్‌ఓల సస్పెన్షన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు గ్రామ రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి శుక్రవారం సస్పెన్షన్ చేశారు. రణస్థలం మండలంలోని పిసిని గ్రామ రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, కోటపాలెం ఇన్‌చార్జి వీఆర్‌ఓ వై.జగన్నాథంను సస్పెన్షన్ చేస్తు ఉత్తర్వులు విడుదల చేశారు. రణస్థలం మండలంలోని కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంట్‌కి సంబంధించిన భూ సేకరణలో బినామీ పేర్లు పెట్టి పెద్ద ఎత్తున రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తు, అక్రమాలకు పాల్పడినట్టు ఇటీవల ఆ ఇరువురి వీఆర్‌ఓలపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదులు అందాయి. వీటిపై శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి బలివాడ దయానిధిని దర్యాప్తునకు ఆదేశించారు.

వీఆర్‌ఓలపై వచ్చిన ఆరోపణలపై ఆర్డీఓ క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసి, నివేదికలు కలెక్టర్‌కి అందజేశారు. వారు బినామీ పేర్లుతో భూసేకరణలో అవినీతికి పాలపడినట్టు రుజువైయింది. అలాగే రైతులు నుంచి అక్రమ వసూలు చేస్తున్నట్టు కూడా తెలిసింది. దీంతో జిల్లా కలెక్టర్ ఈ ఇద్దరి వీఆర్‌ఓలను సస్పెన్షన్ చేశారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...



భవిష్యం



మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.

మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

శ్రీకాకుళంలోని వస్త్ర దుకాణాల ఫోన్ నంబర్లు

జేకే సిల్క్స్	9440197300	మెగా ఫ్యాషన్	9246636814
సౌభాగ్య సిల్క్స్	9392959413	రైమండ్స్	9390620217
ఫ్యాషన్ లైఫ్	9550745192	రాజాసిల్క్ ప్యాలస్	9441260139
సిటీ షాపింగ్ మాల్	9440105579	ఆరెంజ్ ఫ్యాషన్స్	9866169779
కలర్స్	9849962757	రాజమండ్రి కట్‌పీస్	9247127639
లార్వెన్స్	9866082159	సిటీ స్టైల్	9440192762
లక్కీ ఫ్యాషన్స్	9505533663	కోణార్క్ ఫ్యామిలీ రెడీమేడ్స్	9848098647
ఊర్వశి సిల్క్స్	9440196711		
ఆర్.కె.రెడీమేడ్స్	9440255260	జీన్స్ పార్క్	9490762551
అంబికా క్లాత్స్	9493043784	రాధా కట్‌పీస్	9440513767
ఆదిత్య మేచింగ్స్	9441729954	దివ్య టెక్స్‌టైల్స్	9440149973
శివమ్ గార్మెంట్స్	9391501144	రాఘవేంద్ర టెక్స్ టైల్స్	9440315969
మమ్మీ డాడీ	9441899550	అంధవరపు సత్యనారాయణ అండ్ సన్స్	9390016937
సిటీ సెంట్రల్	9440289349		

జ్యూయలరీ షాపుల ఫోన్ నంబర్లు

కామేశ్వరి జ్యూయలరీ	227222	బ్రహ్మజీ జ్యూయలరీ	9849770713
ఖజానా జ్యూయలరీ	223334	నాయుడు జ్యూయలరీ	9440315557
పేర్ల సాంబమూర్తి జ్యూయలరీ	9848113918	సాయినాయుడు జ్యూయలరీ	9440759570
పేర్ల ఉమాశంకర్ జ్యూయలరీ	9440195951	సాయినాథ్ జ్యూయలరీ	9949900567
పేర్ల బాలాజీ జ్యూయలరీ	9440195095	కోణార్క్ జ్యూయలరీ	9848098648
పీ.జీ.ఆర్ జ్యూయలరీ	9949900459	ఎస్ఎస్ జ్యూయలరీ	9848294796
రామా జ్యూయలరీ	9848254260	సత్య జ్యూయలరీ	9440255299
ఎమ్.పీ.సీ జ్యూయలరీ	9985359328	సౌందర్య జ్యూయలరీ	9440550575
పేర్ల వాసుదేవరావు జ్యూయలరీ	9491815134	బాలాజీ జ్యూయలరీ	9492421512
సాయికృష్ణ జ్యూయలరీ	9440733757	పైడితల్లి జ్యూయలరీ	9440315558
కీర్తన జ్యూయలరీ	9949900717		
సాయిచంద్ర జ్యూయలరీ	9866172663		
షిర్డీసాయి జ్యూయలరీ	9441032491		

ఎమర్జెన్సీ ఫోన్ నంబర్లు

ఈకాంవెల్ అంబులెన్స్	08942-224142
రెడ్‌క్రాస్ అంబులెన్స్, శ్రీకాకుళం	08942-226555

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –ఖాళీ లేవు
రూ.50 గదులు –ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం– ఖాళీ లేవు

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్య నారాయణస్వామికి శనివారం తెల్లవారి జామున 4 గంటలకు సుప్రభాతసేవ. అనంతరం ఉషః కాలర్చన మంత్రపుష్పం, బాల భోగం, నిత్యపూజలు.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాదం పంపిణీ. • 11 గంటల వరకు నవగ్రహ మండపంలో శనీశ్వరునికి, నవగ్రహాలకు అష్ట మూలికా తైలాభిషేకం, క్షీరాభిషేకం.
- 7 నుంచి 11 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. • 8:30 నుంచి 11 గంటల వరకు అష్టోత్తర శతనామ పూజలు. • స్వామివారి క్షేత్ర పాలకులైన రామలింగేశ్వరస్వామికి యాకవార రుద్రాభిషేకాలు. స్వామివారి పంచాయతన దేవతల్లో ఒకరైన శ్రీలక్ష్మీనర్సింహస్వామికి చందన సేవ, పుష్పాలంకరణసేవ, ప్రత్యేకపూజలు.
- మధ్యాహ్నం 12 గంటలకు నిత్య అన్నదానం.
- 2 3:30 గంటల వరకు స్వామివారికి పవళింపు సేవ. • 6గంటలకు మంగళహారతి.
- రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ.
- 8 గంటలకు పవళింపుసేవ.

శ్రీముఖలింగం సమాచారం




- శ్రీముఖలింగేశ్వరునికి శనివారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం, ప్రత్యేక పూజలు • విష్ణుమూర్తికి సహస్రనామాలతో పూజలు • 12:30 గంటలకు రాజావారి అన్నభోగం. • ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం. • 2 గంటల నుంచి సర్వదర్శనాలు • సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం. • అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం. • రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన • ఉదయం 7 నుంచి దర్శనాలుప్రారంభం • ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం(దర్శనాలు నిలుపుదల) • మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు • మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం• మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు • రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన • రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు **గమనిక :** రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాల యంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గు రువారం జరిగే స్వర్ణపుష్పార్చ నకు భక్తులు రూ. 1,116 టికె ట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో శనివారం పూజా ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాభోదిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం • మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం • రాత్రి 7 కు నిత్యతిరువారాధన, మంగళాశాసనం • రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	30,380–00
బంగారం(22సి. 10గ్రా.)	27,950–00
వెండి (కిలో)	40,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 362.00
విజయనగరం	రూ. 366.00
శ్రీకాకుళం	రూ. 366.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రస్‌డ్	స్కిన్‌లెస్
₹ 90	₹135	₹ 155

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
29.5 °	25.5 °

నేడు : ఉదయం వేడిగా ఉంటుంది. వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 30 డి. కనిష్టం: 26డి.

రేపు : ఉదయం వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 29డి. కనిష్టం: 24డి.

సోమవారం: ఉదయం కొద్దిగా వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. మధ్యాహ్నం వేడిగా, సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం : 31డి. కనిష్టం : 25డి.

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

ఆశలు అడియాసలు!



సాగుకోసం చూస్తున్న బైరిదేశిగెడ్డ పరిధిలోని భూములు



ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు

- 'ఉపాధి'ని వ్యవసాయంతో అనుసంధానించని సర్కారు
- మూడేళ్లుగా ప్రకటనలు తప్ప ఆచరణ శూన్యం
- వెంటాడుతున్న కూలీల కొరత
- పెరుగుతున్న పెట్టుబడులతో రైతులు కుదేలు

గార: ఉపాధి పథకాన్ని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేస్తామని, రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు, వచ్చిన తర్వాత కూడా ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తోంది. ఆ తర్వాత అవకాశం దొరికినప్పుడల్లా వ్యవసాయానికి ఉపాధి కూలీలతో సాయం చేస్తామని ప్రజాప్రతినిధులు కూడా పదేపదే చెబుతున్నారు. మాటలదేముందిలే అనుకుంటున్నారో ఏమో గానీ.. ఆచరణ దిశగా అడుగులు పడటం లేదు. ఒకపక్క వ్యవసాయానికి పెట్టుబడులు పెరుగుతున్నాయి. మరోపక్క కూలీలు వలస బాటపట్టడంతో కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ సమయంలో వ్యవసాయానికి ఉపాధి రంగాన్ని అనుసంధానం చేస్తారని రైతులందరూ ఆశగా ఎదురుచూస్తున్నారు. మూడేళ్లు దాటినా దీనిపై హామీలే మిగులుతున్నాయి తప్ప ఆచరణ మాత్రం సాధ్యం కావడం లేదు.

ఆశలు కల్పించిన ప్రభుత్వం

మూడేళ్లుగా వ్యవసాయానికి సంబంధించి సాగునీటి కాలువలు తప్ప రైతన్నలకు ఉపాధి హామీ పథకం ద్వారా ఎటువంటి ఉపయోగం కలగడం లేదు. ఇప్పటికే రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడంతో ఉపాధి కూలీలతో కొంత మేర సాయం జరుగుతుందని ప్రభుత్వం భావించింది. ఎన్నికల అనంతరం ప్రజాప్రతినిధులు ఉపాధి పథకాన్ని అనుసంధానం చేస్తామని రైతుల్లో ఆశలు కల్పించారు. ఇప్పటికే కూలీల సమస్యతో సతమతమవుతున్న రైతులకు.. ఈ నిర్ణయం మంచిదే అయినా ఆచరణలో మాత్రం వెనకడుగు వేస్తోంది.

సర్వేలు నిర్వహించినా..

పలుమార్లు క్షేత్రస్థాయిలో అనుసంధానం కోసం సర్వేలు నిర్వహించినా ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా పరిస్థితి ఉంది. ప్రస్తుతం వరి సాగుకు ఎకరాకు రూ.25 వేల వరకు ఖర్చు అవుతోంది. మొక్కజొన్న, మిరప, వేరుశనగ వంటి పంటలకు కూడా ఖర్చు తగ్గట్టుగా పంటలు దిగుబడి రావడం లేదు. కూలీలు రేట్లు పెరిగాయి తప్ప పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదు.

అన్నీ ఇబ్బందులే..

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటిపోయింది,. ఒక వైపు వర్షాలు సరిగ్గా కురవడం లేదు. సాగునీటి కాలువల మరమ్మతులపై అధికారులు ఆలస్యంగా దృష్టిసారించడంతో నీరు కూడా పూర్తిస్థాయిలో అందడం లేదు. కూలీ రోజుకి రూ. 400 వరకు ఇవ్వాల్సి వస్తోంది. తీరా అన్ని అవరోధాలు అధిగమించి పంట పండితే సరైన గిట్టుబాటు ధరలేక పెట్టుబడి కూడా వస్తుందో లేదోనన్న సందేహం రైతన్నల్లో కనిపిస్తోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఉపాధి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయ్యాలని రైతులు కోరుతున్నారు.

'మిస్టర్ ఆంధ్రా' పోటీల్లో అప్పన్న ప్రతిభ

- 90 కేజీల విభాగంలో ప్రథమస్థానం



బహుమతులను అందుకుంటున్న దుమ్ము అప్పన్న

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో శ్రీకాకుళం నగరానికి చెందిన దుమ్ము అప్పన్న ప్రతిభ కనబరిచాడు. విశాఖపట్నంలో ఈనెల 13వ తేదీన జరిగిన 71వ మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో 90 కేజీల విభాగంలో ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకంతోపాటు ట్రోఫీని దక్కించుకున్నాడు. దమ్మలవీధికి చెందిన అప్పన్న రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడం ఇదే తొలిసారి. అప్పన్నకు ప్రథమస్థానం రావడంపై ఫిట్‌నెస్ జిమ్ కోచ్‌లు పి.గోపాల్, పి.సూరిబాబు హర్షం వ్యక్తంచేశారు. భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో రాణించి సత్తా చాటాలని ఆకాంక్షించారు.

చింతాడలో గ్రామసభలు

పాతశ్రీకాకుళం: మండలంలోని చింతాడ గ్రామంలో శుక్రవారం 'రైతు సేవలో రెవెన్యూశాఖ' గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్డీవో దయానిధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు నుంచి సుమారు 170 వినతులు అందాయని డిప్యూటీ తహసీల్దార్ రాంబాబు, ఆర్ఐ లింగరాజు తెలిపారు.

ఫైబర్ బోట్లు పంపిణీ

పాతశ్రీకాకుళం: మండలంలోని పుక్కళ్లపేట గ్రామంలో శుక్రవారం ఫైబర్ బోట్లను ఎమ్మెల్యే గుండలక్ష్మీదేవి పంపిణీచేశారు. రూ.5లక్షల పథకంలో 80శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. అందులో యూనిట్ విలువ రూ.5లక్షలు, ప్రభుత్వ సబ్సిడీ రూ.4లక్షలు, లబ్ధిదారుని వాటా రూ.1లక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండ జగపతి, జిల్లా మత్యశాఖ అధ్యక్షుడు నర్సింగరావు, ఎంపీటీసీ గన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

22న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

శ్రీకాకుళం సిటీ: స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో 22వ తేదీన అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం బాబూరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ప్రారంభించిన సీబీసీఎస్ విధానంలో తృతీయ సంవత్సర జంతుశాస్త్ర సిలబస్‌లో బయోటెక్నాలజీ ప్రవేశపెట్టారని, దీనిపై జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న జంతుశాస్త్ర అధ్యాపకులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఆనందోత్సవం ప్రారంభం

శ్రీకాకుళం సిటీ: ఆధ్యాత్మిక గురువు పండిట్ రవిశంకర్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఆనందోత్సవం కార్యక్రమం శుక్రవారం స్థానిక హోటల్‌లో ఘనంగా ప్రారంభమైంది. వ్యాయామం, ప్రాణాయామం, సుదర్శనక్రియలను నేర్పించారు. ఈ కార్యక్రమాలను స్థానిక గ్రాండ్, విశాఖ–బి కాలనీల్లో నిర్వహిస్తున్నారు. ఇందులో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్లు జి.శంకరరావు, సుధారాణి, రేణుక, కల్పన తదితరులు పాల్గొన్నారు.


సోదరభావంతో మెలగాలి

- డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.శ్యామలాదేవి



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న శ్యామలాదేవి

శ్రీకాకుళం పాతబస్టాండ్: కళాశాలల్లో ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, తోటి వారిని సోదరభావంతో కళాశాలలోకి ఆహ్వానించాలని అప్పుడే విద్యార్థుల్లో స్నేహభావం పెంపొందుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి అన్నారు. శుక్రవారం నగరంలోని శాంతినికేతన్ జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కొత్తగా కళాశాలల్లో చేరిన వారిని సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేయడం సరికాదన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఫలితాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సురంగి మోహనరావు, న్యాయవాది ఇందిరాప్రసాద్. ప్రిన్సిపాల్ అప్పలరాజు తదితరులు ఉన్నారు. అనంతరం డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.శ్యామలాదేవి శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ సీనియర్ సిటిజన్ కేసులను పరిశీలించారు.



అమృతమూర్తికి

అశ్రునివాళి

మాకు మమతానురాగాలను పంచుతూ...
మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్దుతూ..
అనుక్షణం కుటుంబ శ్రేయస్సు కోసం పాటుపడిన
మీరు మా నుండి ఆకస్మికంగా దూరమైనా
మీ మధుర స్మృతులు సదా మా మదిలో పదిలం.
దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి
కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ కొర్లాం నారాయణమూర్తి గారు
ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ (రిటైర్డ్)
LBS కాలనీ, శ్రీకాకుళం
జననం: 07-01-1939- మరణం: 09-08-2017

భార్య: శ్రీమతి సత్యవతి

కుమార్తెలు - అల్లుళ్లు
పుష్పవల్లి - శ్రీనివాసరావు B.M.(Rtd), SBI
రమామణి - వాసుదేవరావు
మనుమడు: శ్రావణ్ మనుమరాండ్రు: ప్రియాంక, మల్లిక

కుమారులు - కోడళ్లు
నాగేశ్వరరావు(శేఖర్)-మాధవి
విజయ్ ప్రభాకర్(విజ్జి)-సునీత
మనుమరాండ్రు: సాహితి,స్పందన,తన్మయి, మనుమడు: హితేష్

అక్కయ్య: కృష్ణవేణి బావ: సూర్యనారాయణ Rtd.Dy.E.O.
అన్నయ్య: సత్యనారాయణ, Rtd. టీచర్

మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

పెద్దకర్మ: తే 19-08-2017 స్థిరవారం (శనివారం) నాడు మా స్వగృహం, LBS కాలనీ శ్రీకాకుళం నందు జరుగును.సెల్: 9440282547

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.


9912220343

సాక్షి క్లాసిఫైడ్స్



Real Estate

PLOTS FOR SALE



■ బృందావన్ వ్యాలి PHASE-1, L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో ఆధునిక వసతులతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్ కలవు. C:9985656368, 8500120861, 7285910047 [S- 615880]

BUILDING FOR RENT/LEASE

■ శ్రీకాకుళం చిన్నబరాటం రోడ్డులో కళానికేతన్ ప్రక్కన G+1, 1000 Sft గల కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్/షోరూం/షాపులకు అనువైనది. అద్దెకు/లీజుకు ఇవ్వబడును. సెల్: 9642518569, 8328088043 [S - 615825]

Services

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14246]

Wanted

■ జాబ్ మేళా: శ్రీకాకుళంలో గుర్తింపు పొందిన ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. అ:10th to డిగ్రీ P/F జీ:శిక్షణలో 5500+ఫ్రీ రూం తర్వాత 15,000 సంప్ర: 9000700524. [T-863162]

■ స్పైసీ రెస్టారెంట్‌లో, కాకినాడలో పనిచేయుటకు వంటవారు, పనివారు కావలెను. రూము+ భోజనం ఫ్రీ. సెల్: 96664 48345. [R-35]

■ 7th, 10th, ఇంటర్, ITI, డిప్లమో చదివిన యువతీ యువకులకు మా SP BM Govt(R) సంస్థ నందు పర్మినెంట్ జాబ్స్ కలవు. Age: 17to 24, నో ఫీజు, రూంఫ్రీ. S: 5to25వేలు. Cont: 95150 78436. [R-840340]

■ వైజాగ్ సిటీలో గల మా ఆఫీస్‌లో పర్మినెంటుగా వర్క్ చేయుటకు యువకులు కావలెను. Qlf: 10th, ఇంటర్, డిగ్రీ. Age: 30 సం॥లోపు. సాలరి + బస్‌పాస్ + ఫ్రీ రూం కలదు. ✆ 70935 59029 [V- 5601]

■ ప్రముఖ DS-Max కం॥లో (15,000 – 20,000) 180 మంది యువకులు వెంటనే నియామకం. అ: MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ: 26 సం॥లోపు. ✆ 73962 84477, 0891- 6569111 [V- 354]

■ A.Pలో ప్రముఖ ఇండియన్ గ్రూప్ ఆఫ్ కంపెనీలో పర్మినెంట్‌గా పనిచేయుటకు 26సం.లోపు అ:10- డిగ్రీ P/F యువకులు కావలెను. స్టైఫండ్ 8500+ఫ్రీ రూం, శిక్షణ తర్వాత 16,000.✆ 9493951035. [T-863181]

■ HYD లోని ప్రముఖ లి॥కం॥కై హెల్పర్స్, ప్యాకర్స్ ఆపరేటర్స్ అర్జంటుగా కా॥ జీ: 13-18 వేలు రూం+మీల్స్ ఫ్రీ సంయుక్త ఎంటర్‌ప్రైజెస్. 42-190/1 జగద్గిరిగుట్ట HYD. Ph: 8464060664 [HA-9238]

■ Hyd 5 స్టార్ హోటల్‌లో హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను.జీతం:6-12వేలు.A:18-25, రూం+మీల్స్, బస్‌పాస్ ఫ్రీ సంప్ర: 6-1-585/B/1/12, మారుతీనగర్,ఖైరతాబాద్-Hyd.9581678034, 8639879970. [H-693818]

■ Hyd. లో 5స్టార్ హోటల్‌లో ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకిక్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కా॥. వ: 18-30, రూం+ మీల్స్ ఫ్రీ. జీ: 12-14,500 సాత్విక (ఎ) ప్రైజెస్ రెజిమెంటల్ బజార్, Sec. 9705534255. [H-691551]

■ మహబూబ్‌నగర్ జిల్లాలో క్వారీ వద్ద రాళ్ళు కొట్టే పనికి మగవారు 40 మంది & రాళ్ళ తట్టలు మోయుటకు స్త్రీలు 20 మంది కావలెను. మేస్త్రీలు, పనికి మనుషులను పంపించేవారు సంప్రదించగలరు. వైజాగ్. 81216 15914 [V- 596935]

■ Wanted Christian Home Parents for a Boy's Home at Arilova, Vizag. Parents to take care of 7-10 boys. Attractive salary, free accommodation, food etc. Qualification : Inter above. Age 30-45 yrs. Send Resume : ashreyacharity@gmail.com. contact : 98497 71355, 98498 29107, 91773 54543. [V- 596812]

■ బెడ్‌సైడ్ అటెండర్స్/ఆయాలు-జీ : 6 వేలు, కుక్స్-భార్యభర్తలు/ఇద్దరు ఆడవాళ్ళుగాని జీ : 5 వేలు, నర్సు-1 జీ : 8 వేలు. అందరికీ ఫుడ్, అకామిడేషన్, M.V.P. కాలనీ ఓల్డేజ్ హోమ్ ఫోన్ : 92463 73968/70135 17158 [V- 593896]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అప్రమత్తతతో గాలికుంటు వ్యాధి నివారణ

- వర్షాకాలంలో వ్యాధి తీవ్రత అధికం
- రాజాం పశు సంవర్ధకశాఖ ఏడీ మన్మధరావు

పాడి పంట



ఏడీ మన్మధరావు

రాజాం : గ్రామీణ ప్రాంతాల్లో పొలాలు దున్నాలన్నా, దుక్కి చేయాలన్నా ఎద్దులు, దున్నపోతుల అవసరం తప్పనిసరి. ఇదే సమయంలోనే వీటితోపాటు పాడి ఆవులకు సైతం గాలికుంటువ్యాధి(ఫూట్ అండ్ మౌత్ డీసీజ్, ఎఫ్ఎండీ) సోకే ప్రమాదం ఉందని రాజాం పశు సంవర్ధకశాఖ ఏడీ ఎస్ మన్మధరావు హెచ్చరిస్తున్నారు. వర్షాకాలం కావడంతో వీటి ప్రభావం అధికంగా ఉంటుందని, వ్యాధి రాకముందే రైతులు తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం, ముందస్తు జాగ్రత్తలు పాటించడం చేయాలని సూచిస్తున్నారు.

గాలికుంటు వ్యాధి లక్షణాలు..

ఈ వ్యాధి వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుంది. పాడి పశువులు మరణాల సంఖ్య తక్కువే అయినప్పటికీ ప్రమాదం మాత్రం పొంచి ఉంది. ఏటీ, ఆసియా–1, ఆసియా–22, ఆసియా–10, పిటార్నో లాంట వైరస్ వల్ల సోకే ప్రమాదకరమైన అంటు వ్యాధి కావడంతో పశువుల్లో ఉత్పాదక శక్తి, ఎద్దుల్లో సామర్థ్యం తగ్గిపోతుంది. వ్యాధి నిరోధక శక్తి తక్కువగానూ, బలహీనంగా ఉండే యుక్త వయసు పశువుల్లో వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతుంది. 104 నుంచి 106 డిగ్రీల జ్వరం వస్తుంది. గిట్టల మధ్య పుండ్లు ఏర్పడతాయి. నాలుక మీద, నోటిలోపల, ముట్టె లోపల భాగంలో బొబ్బెలు ఏర్పడతాయి. 24 గంటల్లో గా చిక్కిపోయి అల్సర్‌కు గురవుతాయి. మేత మేయవు, చొంగ కారుస్తాయి. గిట్టల మధ్య పుండ్లు ఏర్పడటం వల్ల సరిగా నడవలేవు. గర్భంతో ఉన్న పశువులకు గర్భస్రావం అవుతాయి. పాలిచ్చే ఆవుల్లో ఉత్పత్తి తగ్గిపోతుంది. ఒక్కోసారి పొదుగుపై కూడా బొబ్బలు రావడంతో పొదుగువాపు వ్యాధి కూడా వస్తుంది. బ్యాక్టీరియా చేరి చీము వస్తుంది.



పాడి ఆవులు

చీము కారడం వల్ల ఇతరత్రా రోగాలు వస్తాయి. చీముపై ఈగలు వాలి గుడ్లు పెడ్తా యి. ఈ గుడ్లు నుంచి వచ్చిన లార్వాలు కండరాలకు చేరి అక్కడి మాంసాన్ని తినేస్తాయి. పెద్ద గాయాలు ఏర్పడే ప్రమాదముంది. ఈ వ్యాధి సోకిన పాడి ఆవు పాలు తాగిన దూడలు మరణిస్తాయి. ఎద్దులు బలహీన పడి మరణిస్తాయి.

నివారణా చర్యలివే..

వ్యాధి సోకిన పశువులకు పొటాషియం పర్మాంగనేటిప్ ద్రావణాన్ని గిట్టల వద్ద, పుండ్లు సోకిన ప్రాంతంలో వేసి శుభ్రం చేయాలి. బోరో గ్లిజరిన్ పూత పూయాలి. ఈగలు వాలకుండా వేపనూనె, నిమ్లెంట్, లార్‌జెంట్ లాంటి మందులు వాడాలి. పశువైద్యాధికారి సూచనల మేరకు యాంటీబయాటిక్ మందులు వేయాలి. వ్యాధి సోకిన పశువులకు రోజూ 50 గ్రాముల అయుడైజ్డ్ ఉప్పు దాణాతో ఇస్తే కొంత ప్రయోజనం ఉంటుంది. అదేవిధంగా 30 గ్రాముల ఎముకల పొడి (మినరల్ మిక్చర్) పచ్చిమేతతో కలిసి రో జూ ఇస్తే త్వరగా కోలుకుంటాయి. టీకాలు వేయిస్తే పాల ఉత్పత్తి తగ్గుతుంది. గర్భస్రావం అవుతుంది. టీకా వేసిన చోట వాపు ఏర్పడుతుందనే అపోహలు వీడి పశువులకు, ఎద్దులకు టీకాలు వేయించాలి.



గాలి కుంటువ్యాధి లక్షణాలు



గిట్టల మధ్య ఇలా

ఔషధ మొక్కలు పరిశీలించిన జాతీయ బృందం



ఔషధ మొక్కలను పరిశీలిస్తున్న మెడిసిన్ ప్లాంట్ బోర్డు సభ్యులు, అటవీశాఖ అధికారులు

హిరమండలం: మండలంలోని జగన్నాథపురం, నౌగూడ అటవీ ప్రాంతంలో పెంపకం చేపడుతున్న ఔషధ మొక్కలను శుక్రవారం న్యూఢిల్లీ నుంచి నేషనల్ మెడిషన్ ప్లాంట్ బోర్డు సభ్యులు కిరణ్ తుమ్మా, సంజీత్ బండారి, ఇంద్రజిత్‌కౌర్ పరిశీలించారు. క్షేత్ర స్థాయి పరిస్థితి, మొక్కల పెరుగుదల వంటి అంశాలను అటవీశాఖ రేంజర్, అధికారులు సోమశేఖర్, జగదీష్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని జగన్నాథపురం అటవీ ప్రాంతంలో 10 హెక్టార్లలో 11 వేలు, నౌగూడ పరిధిలో 5 హెక్టార్లలో 5,500 మొక్కల పెంపకం చేపడుతున్నామన్నారు. వీటిలో ఉసిరి, నేరేడు, వేప, గోరింట, తెల్లమద్ది, కాగు, వంటి ఔషధ మొక్కలను మెడిసిన్ బోర్డు సభ్యులు పరిశీలించారని తెలిపారు. వీరితోపాటు ఎస్‌వో తిరుపతిరావు, బీవోలు తుంబేషు, పోలయ్య, శివప్రసాద్ ఉన్నారు.

పర్యాటక రంగంతో ప్రగతి

- డాక్టరు బీఆర్ఏయూ ఇన్‌చార్జి వీసీ నాగేశ్వరరావు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి వీసీ

ఎచ్చెర్ల క్యాంపస్: పర్యాటక రంగాలకు ప్రాధాన్యమినిచ్చే దేశాలు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని డాక్టరు బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాయం ఇన్‌చార్జి వీసీ, ఏయూ వీసీ ప్రొఫెసర్ గొల్లపల్లి నాగేశ్వరరావు తెలిపారు. వర్సిటీ సెమినార్ హాల్‌లో శుక్రవారం 'ప్రాంతీయాభివృద్ధిలో పర్యాటక రంగం పాత్ర' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా వర్సిటీ పరిధిలోని పీజీ, డిగ్రీ అన్ని కళాశాలల్లో వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు ఉన్నత విద్యా మండలి ఆదేశాల అనుగుణంగా నిర్వహించాలని తీర్మానించారు. జిల్లా సమన్వయకర్తగా ప్రొఫెసర్ తమ్మినేని కామరాజును నియమించారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి విజేతలకు అమరావతి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. ఈ సమావేశంలో వీసీ మాట్లాడుతూ దేశంలో టూరిజం అట్టడుగున ఉందన్నారు. నదులు, సముద్ర తీరం, కొండలు, వేసవి విడిది కేంద్రాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ప్రణాళికా బద్ధంగా ప్రయత్నిస్తూ పర్యాటకులను ఆకర్షించే అన్ని అంశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. యూరోపియన్ దేశాల్లో ప్రస్తుతం పర్యాటక రంగం మెరుగ్గా ఉందని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు, ప్రిన్సిపాల్ పీ చిరంజీవులు, పాలక మండలి సభ్యులు బిడ్డిక అడ్డయ్య, జయరాం, లక్ష్మణరావు, బాబూరావు పాల్గొన్నారు.


చిన్నారులను ఆదుకోరూ



అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారులతో తల్లులు

సీతంపేట: కటిక దారిద్య్రంతో అల్లాడుతున్న ఆ తల్లులకు తమ పేగు బంధాలు వ్యాధుల బారిన పడటంతో విలవిల్లాడుతున్నారు. వారికి ప్రైవేటు వైద్యం చేయించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో శుక్రవారం ఐటీడీఏను ఆశ్రయించారు. ఏజెన్సీలోని పొల్ల పంచాయతీ మానాపురం గ్రామానికి చెందిన ఆరిక సుబ్బమ్మ కుమార్తె జెస్కాకు (ఐదు నెలలు) తలకు నీరు పట్టింది. అదేవిధంగా బిడ్డిక సుందరమ్మ కుమార్తె స్పందన (ఆరు నెలలు) యూరినరీ సమస్యతో బాధపడుతోంది. వీరిద్దరినీ పార్వతీపురం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యానికి అధిక ఖర్చవుతుందని అక్కడ వైద్యులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఇంటికి వచ్చేశారు. చివరకు ఎంపీటీసీ బీ లక్ష్మి సహాయంతో స్థానిక ఐటీడీఏకు వచ్చారు. అంతకముందు వైద్యాధికారి నరేష్‌కుమార్ మెరుగైన వైద్యం కోసం విశాఖపట్టణం తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్టు బాధితులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

కాటేస్తున్న కిడ్నీ భూతం





- నందిగాంలోని కొండ ప్రాంతాల్లో వ్యాధి విజృంభణ
- ఇప్పటికే పలువురి మృతి
- మంచంపట్టిన మరికొందరు
- తాగునీరే కారణమని అనుమానం
- స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు

నందిగాం మండలంలో కొండ ప్రాంతాల్లో కిడ్నీ భూతం జడలు విప్పుతుంది. పలు గ్రామాల్లో చాపకిందనీరులా విస్తరిస్తోంది. ఉద్దానం ప్రాంతాన్ని గుర్తుకుతెస్తోంది. ఈ మాయదారి రోగం బారిన పడి ఇప్పటికే పలువురు మృత్యువాత పడగా, మరికొందరు ఆస్పత్రి పాలయ్యారు. రథజనబొడ్డపాడు, హర్షబడ పంచాయతీ పెద్ద గురువూరు గ్రామాల్లో ప్రస్తుతం కిడ్నీ మహమ్మారి విజృంభిస్తోంది. ఇంతజరుగుతున్నా ఈ గ్రామాల వైపు వైద్యాధికారులు గాని, ప్రజాప్రతినిధులుగాని కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం.

రథజనబొడ్డపాడు గ్రామం

నందిగాం:

మండలంలో కొండ ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధి విజృంభిస్తుంది. రథజనబొడ్డపాడు, హర్షబడ పంచాయతీ పెద్ద గురువూరు గ్రామాల్లో ఈ వ్యాధి బారిన పడి పలువురు మృతి చెందగా, మరికొందరు ఆస్పత్రిపాలయ్యారు. రథజనబొడ్డపాడు గ్రామంలో 140 కుటుంబాలు, 620 మంది జనాభా ఉంది. ఇక్కడ ఎక్కువ శాతం మంది వ్యవసాయ కూలీలు, గొర్రెల కాపరులుగా జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో ఉన్న బావి నీటినే తాగునీరుగా వినియోగిస్తున్నారు. గత కొద్ది రోజులుగా గ్రామంలో బుడ్డ వెంకటరావు, సోల అప్పలస్వామి, దుంపల ప్రసాదు, అక్కూరు ఆదెమ్మ, యజ్జల జగన్నాయకులు, అంబల కృష్ణారావు, దాసరి అప్పయ్య, ఈదు అప్పమ్మ, లోడగల అప్పలస్వామి, దాసరి సీతమ్మ తదితరులు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. వీరిలో కొందరు వైజాగ్‌లోని ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం తీసుకుంటుండగా మరికొందరు ఆర్థిక స్థోమత లేక పలాసలో వైద్యం పొందుతున్నారు. వీరిలో కొందరు డయాలసిస్ కూడా చేయించుకుంటున్నారు. గ్రామంలో



మృతి చెందిన మురపాల భుజంగరావు(ఫైల్)



గ్రామంలో ఉన్న తాగునీటి బావి

ఉన్న బావి నీరు తాగడం వల్లే ఈ వ్యాధి బారిన పడుతున్నట్టు గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన అంబటి మల్లేసుకు ఈ వ్యాధి తీవ్రం కావడంతో భార్య చెంచులక్ష్మి తన ఎడమ కిడ్నీ ఇవ్వడంతో ఆయనకు కిడ్నీ మార్పిడి చికిత్స చేశారు. అందుకు సుమారు రూ. 20 లక్షలు అప్పు చేసి పెట్టినప్పటికీ ఈ ఏడాది జనవరిలో అతను మృతి చెందాడు. ఆయన మృతితో గ్రామంలో అంతవరకు ప్రశాంతంగా ఉన్నవారు సైతం భయాందోళనలకు గురయ్యారు. అలాగే గ్రామానికి చెందిన మురపాల భుజంగరావు(45) కిడ్నీ వ్యాధి బారిన పడి వారం రోజుల కిందట మృతి చెందాడు.

పెద్దగురువూరులో 10 మందికి

హర్షబడ పంచాయతీ గిరిజన గ్రామమైన పెద్ద గురువూరులో కూడా కిడ్నీ వ్యాధితో సుమారు పది మంది బాధపడుతున్నారు. వీరు దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకొనే పరిస్థితి లేకపోవడంతో పలాస కాశీబుగ్గలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ గ్రామంలో కూడా తాగునీటి బావి వల్లే ఈ వ్యాధి ప్రబలుతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కిడ్నీ భూతానికి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కూడా బలైనట్టు తెలిపారు.



కిడ్నీ వ్యాధితో మంచం పట్టిన బుడ్డ వెంకటరావు

కానరాని ఎన్టీఆర్ సుజల స్రవంతి

కొండల ప్రాంతంలో కిడ్నీ వ్యాధి విజృంభణకు తాగునీరే ప్రధాన కారణమని బలంగా నమ్ముతున్న ఆయా గ్రామస్తులు 20 లీటర్ల నీటి బాటిళ్లు రూ. 25 చెల్లించి కొనుక్కొంటున్నారు. అయితే తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం మండలంలో ఎక్కడా కానరావడం లేదు. ఈ పథకం ద్వారా రూ. 2లకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందించవలసి ఉన్నప్పటికీ ఎక్కడా ఆ ఊసే లేదు. కిడ్నీ వ్యాధి ప్రబలిన గ్రామాల్లోనైనా రూ. 2లకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందించాలని ప్రజలు కోరుతున్నారు.

అప్పులు చేస్తున్నాం



గత మూడు నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైజాగ్‌లో వైద్యం చేయించుకుంటున్నాను. నెలకు రూ. 10 వేలు వరకు వైద్య ఖర్చులు అవుతున్నాయి. మాలాంటి పేదలం అప్పులు చేసి వైద్యం చేయించుకుంటున్నాము.

– చోళ అప్పలస్వామి, కిడ్నీ వ్యాధిగ్రస్థుడు, ఆర్‌జే బొడ్డపాడు

ప్రభుత్వం ఆదుకోవాలి



మాలాంటి పేదలం ఎక్కువ డబ్బులు పెట్టి వ్యాధులను నయం చేసుకోలేము. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకొని వైద్యం చేయించాలి. లేకుంటే మాలాంటి వారికి చావే గతి.

– దాసరి సీతమ్మ, కిడ్నీ వ్యాధిగ్రస్థురాలు, ఆర్‌జే బొడ్డపాడు

వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాం

మండలంలోని కొండ ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధి ప్రబలుతున్న గ్రామాలలో వైద్య శిబిరాలు పెట్టి రోగులను గుర్తిస్తాం. అవసరమైన వారికి డయాలసిస్‌కు రిఫర్ చేస్తాం. వ్యాధి గ్రస్తులు, ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు.

– చలమయ్య, పీహెచ్‌సీ వైద్యుడు, నందిగాం

డిఫెన్స్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

- 20న ప్రీ ఆర్మీ సెలక్షన్లు

శ్రీకాకుళం పాతబస్టాండ్:

విశాఖపట్నం, విజయనగరాల్లో అక్టోబర్‌లో జరగనున్న ఆర్మీ ర్యాలీకి సంబంధించి సరస్వతీ డిఫెన్స్ అకాడమీ వారు యువతకు ముందస్తుగా శిక్షణ అందజేయనున్నట్టు ఆ అకాడమీ అధినేత కెప్టెన్ త్రినేత్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 20వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ప్రీ ఎంపికలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఆ రోజున యువతకు ప్రీ ఆర్మీ సెలక్షన్ నిర్వహించి, అందులో మెరిట్ వచ్చిన యువతకు ఉచిత భోజనం, వసతి కల్పించి ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైయ్యే విధంగా శిక్షణ ఇవ్వనున్నారు. సెప్టెంబర్ ఒకటి నుంచి అక్టోబర్ 28 వరకు సుమారు రెండు నెలల పాటు సరస్వతీ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. పదో తరగతి ఆపై చదివిన విద్యార్థులు ఎత్తు 166 సెంటీమీటర్లు, బరువు 50 కిలోలు, చాతి 77–82 సెంటీమీటర్లు, వయస్సు 17 సంవత్సరాలు ఆరు నెలల నుంచి 23 మధ్య వారు అర్హులని పేర్కొన్నారు. జిల్లాలో అర్హత ఉన్న యువత ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

చలో విజయవాడ విజయవంతానికి పిలుపు

శ్రీకాకుళం అర్బన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22వ తేదీన నిర్వహించ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి టి.తిరుపతిరావు, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎన్.బలరాం పిలుపునిచ్చారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ ఆధ్వర్యంలో చలో విజయవాడ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రధానమైన నష్టం కలిగించే టెండర్ల ప్రక్రియ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 151 ప్రకారం జీతాలు చెల్లించాలని, శ్రీకాకుళం నగరపాలకసంస్థ గత ఆగస్టు నుంచి ఈ విధంగా చెల్లించడం లేదని, వెంటనే ఏరియర్స్‌తో సహా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ ప్రతినిధులు కె.వేణు, పార్థసారథి, ఎ.చిట్టిబాబు, గురుస్వామి, పి.శ్రీను, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సభ్యులు

రైతు-కూలీ సంఘం సదస్సు రేపు

భామిని: పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల సంస్మరణ హాలులో ఈ నెల 20వ తేదీన రైతు–కూలీ సంఘం సదస్సు నిర్వహించనున్నట్టు ఆంధ్రప్రదేశ్ రైతు–కూలీ సంఘం జిల్లా నాయకులు మంతెన త్రినాథరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉద్దానం ప్రాంతంలో విస్తరించిన కొబ్బరి, జీడి తోటల అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, దీనికి నిరసనగా ఈ సదస్సు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. రైతాంగ సమస్యలపై మరోసారి ఉద్యమించాలని కోరారు. ఈ సదస్సుకు రాష్ట్రస్థాయి నాయకులు రానున్నట్టు తెలిపారు.

ఉంగరాడ ఉపాధ్యాయుడు సస్పెన్షన్

రేగిడి: ఉంగరాడ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న కుమిలి పెంటయ్యను సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి స్థానిక ఎంఆర్‌సీకి శుక్రవారం ఉత్తర్వులు వచ్చాయని ఎంఈఓ ఎంవీ ప్రసాదరావు తెలిపారు. గతంలో ఇదే మండలంలోని వండానపేట ప్రాథమిక పాఠశాలలో కుమిలి పెంటయ్య హెచ్‌ఎంగా విధులు నిర్వహించేవారు. పాఠశాలకు తరచూ గైర్హాజరవడం, అధికారుల అనుమతి లేకుండా సొంతంగా నిర్ణయం తీసుకొని రెండు రోజులపాటు పాఠశాలను మూసివేయడం, మద్యం సేవించి పాఠశాలకు రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారని గ్రామానికి చెందిన చల్లా రాంబాబు, రామ్మోహనరావు, చల్లా పార్వతి, వియ్యపు అన్నపూర్ణ, గురుమూర్తి, ఎం.రామమూర్తి, పి.రామకృష్ణ, మేటికోటి వీరన్న తదితరులు ఉన్నతాధికారులకు గతంలో ఫిర్యాదుచేశారని ఎంఈఓ చెప్పారు. అప్పటి డీఈఓ, ప్రస్తుత ఆర్జేడీ డి.దేవానంద్‌రెడ్డి ఆదేశాలతో రాజాం, జి.సిగడాం ఎంఈఓలు ఆర్‌వీఆర్‌జే రాజు, ఎ.రవి వండానపేట ప్రాథమిక పాఠశాలకు వచ్చి దర్యాప్తు నిర్వహించారు. ఫిర్యాదుదారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల వద్ద వివరాలు సేకరించారు. నివేదికను జిల్లా విద్యాశాఖాధికారికి అప్పట్లో సమర్పించారు. ఆ నివేదిక ఆధారంగా ప్రస్తుత డీఈఓ ఆబోతుల ప్రభాకరరావు ఉంగరాడలో ప్రస్తుతం పనిచేస్తున్న కుమిలి పెంటయ్యను సస్పెన్షన్ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారని ఎంఈఓ వెల్లడించారు.



55 మందికి ఒకటే భవనం

మందస: మందస మండలంలోని లోహరిబంద పంచాయతీలోని కొత్తూరు(ఎన్‌ఎల్) పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఎక్కువ మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో రెండు భవనాలుండగా, ఒక భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఉన్న ఒక్క భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. కొత్తూరు(నియర్ లోహరిబంద) పాఠశాలలో 55 మంది విద్యార్థులు చదువుతుండగా, ప్రధానోపాధ్యాయుడు మజ్జి కుమారస్వామితో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. 1990లో నిర్మించిన ఈ భవనం శ్లాబ్ ప్రస్తుతం పెచ్చులూడిపోతోంది. పైకప్పు నుంచి కొద్ది, కొద్దిగా సిమెంట్ ముక్కలు ఊడిపోయి, విద్యార్థుల తలలపై పడుతున్నాయి. అంతేకాదు, పాఠశాల ఒక మూల వైపు పైకప్పు నుంచి నీరు కారిపోతుండడంతో గది లో నీరు చేరి, విద్యార్థులు కూర్చోవడానికి వీల్లేకుండా పోతోంది. దీంతో ఉన్న ఒక్క భవనంలోనే 55 మందికి పాఠాలు చెప్పాల్సి వస్తోంది. ప్రమాదాలు జరిగితే నానా హడావుడి సృష్టించే అధికారులు ఇలాంటి భవనాలపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న లోహరిబంద-కొత్తూరు పాఠశాల భవనం



శిథిలావస్థలో సీతంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం

భయం.. భయం

సీతంపేట: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ మొత్తం 45 మంది విద్యార్థులు ఉన్నారు. ఐదు తరగతి గదులు ఉన్నప్పటికీ కొన్ని వాన వస్తే కారిపోతున్నాయి. గదులు కూడా శిథిలావస్థలో ఉండడంతో విద్యార్థులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. శిలిగాం, తోరికవలస, స్థానిక ఏపీఆర్ బాలుర పాఠశాలల్లో గదులు సైతం కూలే దిశగా ఉన్నాయి. అలాగే మండల విద్యాశాఖాధికారి, మండల పరిషత్,మండల రెవెన్యూ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయి.



సాక్షి ఫోకస్

అద్గతి సం...

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. దాదాపు ప్రతి మండలంలోనూ శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలు కనిపిస్తున్నాయి. సర్కారు పాఠశాలలు మొదలుకుని ప్రభుత్వ కార్యాలయాల వరకు అన్నీ ఒకే తీరున దర్శనమిస్తున్నాయి. ఈ మధ్యనే ఓ పాఠశాల పైకప్పు కుప్పకూలిపోవడంతో ఈ భవనాలపై కూడా విద్యార్థులు, ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వానలు పడుతుండడంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. కాసింత వానకే పెచ్చులూడుతున్నాయని, కొన్ని భవనాలు కారిపోతున్నాయని ఇలాంటి భవనాల్లో ఎలా పనిచేసేదని వారు ప్రశ్నిస్తున్నారు.

అనుక్షణం ఆందోళనే

రాజాం: రాజాం నియోజకవర్గ కేంద్రంతో పాటు రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లో పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ప్రమాదకరంగా మారాయి. శిథిల భవనాల్లోనే అధికారులు, ఉద్యోగులు కాలం నెట్టుకొస్తున్నారు. రాజాంలో తహసీల్దార్ కార్యాలయం పాత భవనంలో ఉంది. ఈ భవనానికి సంబంధించి పైకప్పు పెంకులు ఊడిపోతున్నాయి. దీంతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్ క్వార్టర్సు కూడా ఇక్కడ శిథిలావస్థలో ఉంది. వంగర మండలంలో తహసీల్దార్ కార్యాలయం, బాలుర వ సతి గృహం ప్రమాదకరంగా మారింది. ఇక్కడ తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి గతంలో భవనానికి సంబంధించి ఓ వైపు కూలిపోగా ఇంతవరకూ పట్టించుకోలేదు. కొప్పర బీసీ బాలుర వసతిగృహం కూడా ప్రమాదకరంగా ఉంది.

ఇక్కడ గోడ కూలిపోయే పరిస్థితి ఉంది. అయినా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రేగిడి మండలంలో తహసీల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. అధికారులు కార్యాలయంలో విధులు నిర్వహించలేక అవస్థలు పడుతున్నారు. సంతకవిటి మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఎమ్మార్సీ కార్యాలయం, పోలీస్ క్వార్టర్సు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇక్కడ పోలీస్ క్వార్టర్సులోకి నేరుగా నీరు వచ్చి చేరుతోంది. పక్కనే ఉన్న కలుపు మొక్కలు, పొదల్లోంచి విషసర్పాలు క్వార్టర్స్‌లోకి చేరుతున్నాయి. ఈ నాలుగు మండలాల్లో పలుచోట్ల ప్రభుత్వ పాఠశాలలు భవనాలు కూడా ప్రమాదకరంగా మారాయి. విద్యార్థులు ఇబ్బందులు పడుతూ కాలం నెట్టుకొస్తున్నారు.



సంతకవిటిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితి



వంగర మండలం కొప్పరలో బీసీ బాలుర వసతిగృహం దుస్థితి



ఇచ్ఛాపురం



టెక్కలి మండలం బొప్పాయిపురం గ్రామంలో పై కప్పు పెచ్చులూడి భయాందోళన కలిగిస్తున్న ప్రభుత్వ పాఠశాల

బిక్కుబిక్కుమంటూ..

టెక్కలి: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో విద్యార్థులు, సంబంధిత సిబ్బంది బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. డివిజన్ కేంద్రమైన టెక్కలిలో ప్రధానంగా తహసీల్దారు కార్యాలయం, వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయం, డివిజన్ గృహ నిర్మాణ శాఖ కార్యాలయం, డివిజన్ కో ఆపరేటివ్ కార్యాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో, ఆయా సిబ్బంది భయాందోళనతో విధులు నిర్వహిస్తున్నారు. అలాగే టెక్కలి మండలం బొప్పాయిపురం, రామేశ్వరం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. కో... బొమ్మాళిలో వ్యవసాయ శాఖ, వంశధార కార్యా... యం శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది భయ... డుతూనే విధులకు వెళ్తున్నారు. సంతబొమ్మాళి మ... డల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ... ర్తిగా శిథిలావస్థకు చేరుకుని భయాందోళనకు గ... చేస్తోంది. జగన్నాథపురం బీసీ బాలుర వసతి ... హం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు ... యాందోళన చెందుతున్నారు. నందిగాం మండల... లో రెవెన్యూ శాఖకు చెందిన వీఆర్‌ఓ సిబ్బంది వి... లు నిర్వహిస్తున్న భవనం ప్రస్తుతం శిథిలావస్థకు ... రుకుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఈ భవ... లు ఎప్పుడు కూలిపోతాయోనని ఆందోళన చెం... తున్నారు.

ఎలా పని చేసేది?

పాతపట్నం: పాతపట్నంలో పలు ప్రభుత్వ కార్యాలయ భవనాలు ప్రమాదకరంగా మారాయి. పైకప్పు, గోడలు బీటలు వారి కనిపిస్తున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గదులు కారిపోతుండడంతో విధులు నిర్వహించడానికి సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలోని సీఎస్‌డీటీ గది, కంప్యూటర్ గదులు కారిపోతుండడంతో ఉద్యోగులు భయపడుతున్నారు. ఉప ఖజానా శాఖ కార్యాలయ భవనం వరండా మొత్తం కారుతోంది. అలాగే మండల పరిషత్, ఆర్‌అండ్‌బీ, సబ్ రిజిస్ట్రార్, పాత ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయాలు శిథిలావస్థకు చేరాయి.

వర్షంతో కారుతున్న ఉప ఖజానా శాఖ కార్యాలయ భవనం





శిథిలావస్థలో జలుమూరు మండల వ్యవసాయ కార్యాలయం

ఎప్పుడు కూలిపోతుందో..

జలుమూరు: మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇక్కడ వ్యవసాయ కార్యాలయం నిర్మాణం జరిగి 30 ఏళ్లవుతోంది. ఇంతవరకు కనీస మరమ్మతులు చేయలేదు. దీంతో ఇది పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. శ్లాబ్ పెచ్చులూడి ఎప్పుడు పడిపోతుందో తెలీని దుస్థితి నెలకొంది. పౌర సరఫరాల కార్యాయలం, గోడౌన్ కూడా వర్షాలకు కారిపోతోంది. వంశధార డీఈఈ కార్యాలయం, స్థానిక రెవెన్యూ రికార్డుల గదులది కూడా ఇదే పరిస్థితి.

ఏళ్లు గడిచినా..

సోంపేట: మండలంలోని రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకుని ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సోంపేట వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ కార్యాలయాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో విలువైన రికార్డులు భద్ర పరుచుకోవడానికి రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.



శిథిలావస్థలో ఉన్న సోంపేట తహసీల్దార్ కార్యాలయం

గతి..!




దేవాది పశువైద్య కేంద్రంలో పగిలిన గోడలు

ప్రమాదం అంచున

నరసన్నపేట: మండలంలో కొన్ని పాఠశాలలు, మరికొన్ని ప్రభుత్వ భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయి. శిథిలమైన భవనాల్లో పనిచేసేందుకు ఉద్యోగులు, చదువు నేర్చుకొనేందుకు విద్యార్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో బసవలస, గెడ్డవానిపేటల్లో పాఠశాల భవనాలు ఆందోళనకరంగా ఉన్నాయి. బసివలస తరగతి గది మరింత ప్రమాదకరంగా ఉంది. పలు మార్లు నిధులు మంజూరైనా స్థలం లేక పోవడంతో నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. నరసన్నపేట తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయ శాఖ, సబ్ ట్రెజరీ కార్యాలయాలు, దేవాది, ఉర్లాం, మాకివలసల్లో పశువైద్య కేంద్రాలు శిథిలమయ్యాయి. దేవాది, ఉర్లాంలో భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయి. నరసన్నపేటలో బీసీ బాలుర కళాశాల వసతి గృహం వంశధార క్వార్టర్స్‌లో నిర్వహిస్తుండగా ఈ గదులన్నీ ప్రమాదకరంగా ఉన్నాయి.



రూరల్: శిథిలావస్థకు చేరుకున్న ఇచ్ఛాపురం తహసీల్దార్ కార్యాలయం



నరసన్నపేట బాలుర వసతి గృహంలో ఊడిన శ్లాబ్ పెచ్చులు




శిథిలమైన దేవాది పశువైద్య కేంద్రం



లావేరులో శిథిలావస్థలో ఉన్న పోస్టాఫీసు భవనాల్లోనే విధులు నిర్వహిస్తున్న పోస్టల్ అధికారులు

శిథిల భవనాల్లోనే విధులు

లావేరు: మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయి. ప్రభుత్వం కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టకపోవడంతో సిబ్బంది ఈ భవనాల్లోనే భయపడుతూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. లావేరులో ఉన్న మండల పశువైద్య కేంద్రం భవనాలు, లావేరు పీహెచ్‌సీ భవనాలు, పోస్టాఫీసు, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో కార్యాలయాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. ఏ మాత్రం వర్షం పడినా లావేరులోని ఎంఈఓ, తహసీల్దార్ కార్యాలయాల భవనాలు కారుతున్నాయి. పశువైద్యకేంద్రం కార్యాలయం భవనాలు శ్లాబ్ పైభాగం నుంచి పెచ్చులు ఊడి ఇనుప ఊచలు కనిపిస్తున్నాయి. పీహెచ్‌సీ భవనాలు సైతం బీటలు వారాయి.



లావేరులోని మండల పశువైద్య కేంద్రం కార్యాలయం భవనం శ్లాబ్ నుంచి పెచ్చులు ఊడి పడుతున్న దృశ్యం

కష్టాలు + కన్నీళ్లు = కాంట్రాక్టు లెక్చరర్లు

- విద్యా సంవత్సరం ప్రారంభమైనా రెన్యువల్ కాని పోస్టులు
- రెణ్నెళ్లుగా విడుదల కాని వేతనాలు

పాతపట్నం: ఉమ్మడి రాష్ట్రంలో నియమితులైన కాంట్రాక్టు అధ్యాపకులను తెలంగాణ రాష్ట్రంలో క్రమబద్ధీకరిస్తే, మన రాష్ట్రంలో మాత్రం ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. సరికదా కళాశాలలు ప్రారంభమై మూణ్నెళ్లు గడుస్తున్నా ఉన్నత విద్యా మండలి నుంచి ఇప్పటి వరకు కొనసాగింపు ఉత్తర్వులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దీంతోపాటు జీతాలు విడుదల కాలేదు. దీంతో అధ్యాపకులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు.

జిల్లాలో 487 మంది..

జిల్లాలో 487 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారు. వీరిలో 43 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 387 మంది, 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 80 మంది, 6 పాలిటెక్నిక్ కళాశాలల్లో 20 మంది నిధులు నిర్వర్తిస్తున్నారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులను తీర్చిదిద్దడంలో వీరు కీలకంగా వ్యవహరిస్తున్నారు.

17 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో..

17 ఏళ్లుగా కాంట్రాక్టు అధ్యాపకులు చాలీచాలని జీతాలతో ఉద్యోగాలు చేస్తున్నారు. ఎప్పుడు ఉద్యోగం ఉంటుందో..ఊడుతుందో తెలియని అయోమయంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టి మూడేళ్లు పూర్తయినా ఇప్పటికీ ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని కాంట్రాక్టు అధ్యాపకులు ఆవేదన చెందుతున్నారు. సబ్ కమిటీ వేసి నెల రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తామన్నారని.. అయినప్పటికీ ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉందని వాపోతున్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించే వరకైనా జీవో 03 ప్రకారం పదో సవరణ సంఘం సిఫార్సుల మేరకు జీతాలు పెంచాలని కోరుతున్నారు.



బోధన చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుడు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి..



సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. దీన్ని అమలు చేయకుండా కాంట్రాక్టు అధ్యాపకుల శ్రమను దోచుకుంటున్నారు. కమిటీలతో కాలయాపన చేయకుండా తెలంగాణ రాష్ట్రం మాదిరిగా క్రమబద్ధీకరించాలి.

-కరణం నర్సింగరావు, జూనియర్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు, పాతపట్నం

ప్రసూతి సెలవులు ఇవ్వాలి..



కాంట్రాక్టు మహిళా అధ్యాపకులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రసూతి సెలవులు ఇవ్వాలి. 17 ఏళ్లుగా పనిచేసినా ఇప్పటికీ సర్వీసు రెగ్యులర్ చేయకపోవడం, సంవత్సరానికి 9 నెలల 15 రోజులకు మాత్రమే జీతాలు ఇవ్వడం విచారకరం. మాకు న్యాయం చేయాలి.

-కూర్మాపు రెయ్యమ్మ, కాంట్రాక్టు లెక్చరర్, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, పాతపట్నం

ఉద్యమం చేపడతాం..



కాంట్రాక్టు అధ్యాపకులను ప్రభుత్వం వెంటనే రెన్యువల్ చేయాలి. పెండింగ్ జీతాలను విడుదల చేయాలి. సీఎం చంద్రబాబునాయుడు మాట నిలుపుకుని కాంట్రాక్టు అధ్యాపకులకు న్యాయం చేయాలి.

-కలగ శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర కాంట్రాక్టు లెక్చరర్స్ అధ్యక్షుడు, ఆర్ట్స్ కళాశాల, శ్రీకాకాళం

2000లో నియామకం..

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన విద్యా బోధన చేసేందుకు అప్పటి టీడీపీ ప్రభుత్వం కాంట్రాక్టు అధ్యాపకులను నియమించింది. ప్రారంభంలో వీరికి నెలకు రూ.4,500 ఇచ్చేవారు. అదీ ఏడు నెలలకు ఒక్కసారి జీతాలు ఇచ్చేవారు. ఈ నేపథ్యంలో 2006లో దివంగత ముఖ్యమంత్రి డాక్టరు వైఎస్ రాజశేఖర రెడ్డి వీరి నెల జీతం రూ.8,500కు పెంచారు. 2010లో అనేక ఆందోళనల అనంతరం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం నెలకు రూ.18 వేలకు పెంచింది.

వేతనాలు పెంచాలి..



పదో పీఆర్సీ ప్రకారం జీతాలు పెంచాలి. 2000లో ఉద్యోగంలో చేరాం. ఎప్పటికైనా రెగ్యులర్ చేస్తారనే ఆశతో జీవిస్తున్నాం. ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

- కూన ముఖుంధరావు, కాంట్రాక్టు అధ్యాపకుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల పాతపట్నం

కనీస వేతనం ఏదీ?

మన రాష్ట్రంలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు కనీస వేతనాలకు కూడా నోచుకోవడం లేదు. తెలంగాణలో కాంట్రాక్టు అధ్యాపకుల జీతం రూ.37,100 ఇస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రస్తుతం రూ.18 వేలే ఇస్తున్నారు. దీన్ని రూ.27 వేలకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించినా...ఇప్పటిదాకా అమలు చేయలేదు.

కరాటే పోటీల్లో గిరిజన విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న పీవో శివశంకర్

సీతంపేట: న్యూఢిల్లీలో ఆలిండియా కరాటే పోటీల్లో హడ్డుబంగి, సీతంపేట గిరిజన బాలికల పాఠశాలల విద్యార్థినులు తృతీయ స్థానంలో నిలిచారు. ఈ నెల 11 నుంచి 13 వరకు నిర్వహించిన పోటీల్లో హడ్డుబంగి నుంచి బీ చామంతి, బీ కుమారి, సీహెచ్ స్వప్న, సీతంపేట నుంచి అనితాదేవి, ఉషారాణి ప్రతిభ కనబర్చారు. వీరిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ అభినందించారు. ఆగస్టు 29న క్రీడా దినోత్సవం సందర్భంగా సన్మానించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ రోజారాణి, డిప్యూటీ ఈవో జీ రామ్మోహనరావు, హెచ్‌ఎంలు ఏ లిల్లీరాణి, కొండగొర్రె సుబ్బారావు, కరాటే శిక్షకుడు సింహాచలం, పీడీ వెంకటరమణ, పీఈటీ మల్లిక పాల్గొన్నారు.

ప్రయోగాలకు ప్రాధాన్యం

- డాక్టరు బీఆర్ఏయూ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ నాగేశ్వరరావు



ఫిజిక్సు విద్యార్థులతో మాట్లాడుతున్న వీసీ నాగేశ్వరరావు

ఎచ్చెర్ల క్యాంపస్: సైన్స్ కోర్సుల్లో ప్రయోగాలకు ప్రాధాన్యమివ్వనున్నట్లు డాక్టరు బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్, ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గొల్లపల్లి నాగేశ్వరరావు తెలిపారు. వర్సిటీలో సైన్స్ కోర్సుల నిర్వహణను, ప్రయోగశాలల పరిస్థితిని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఫిజిక్స్, బయోటెక్నాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీల తరగతులకు వెళ్లి విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడు కోర్సుల బోధకులు నివేదిక తమకు అందజేయాలని సూచించారు. దీని ఆదారంగా నిధులు మంజూరు, సౌకర్యాల కల్పన ఉంటుందన్నారు. సమస్యలుంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సైన్స్, ఆర్ట్సు కోర్సులకు వేర్వేరు చోట్ల తరగతి గదులు, పక్కనే స్టాఫ్, కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ పీ చిరంజీవులకు సూచించారు.

బీఎడ్ కళాశాలల్లో పక్కాగా బోధన

- రేటిఫికేషన్ పూర్తి

ఎచ్చెర్ల క్యాంపస్: ఉన్నత విద్యా మండలి, జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి నిబంధనల మేరకు బీఎడ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు అమలు చేయాలని, డాక్టరు బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వీసీ, ఏయూ వీసీ ప్రొఫెసర్ గొల్లపల్లి నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాలోని బీఎడ్, బీపీడీ, డీపీపీ కళాశాలల్లో రెండో విడత రేటిఫికేషన్ శుక్రవారం నిర్వహించారు. తొలివిడత ఈనెల 13 నిర్వహించిన విషయం విదితమే. శుక్రవారం జిల్లాలోని బీఎడ్ కళాశాలలు విద్యాధరి, ఎస్‌ఎస్‌ఆర్, అమర్, బీపీ దేవి, హరగోపాల్, సాయిలీల, బీపీడీ కళాశాలలు, రంగముద్రి, వంశధార, వెంకటేశ్వర, డీపీడీ వంశధార కళాశాల స్టాఫ్ రేటిఫికేషన్ నిర్వహించారు. బోధకులు విద్యార్హత ధ్రువపత్రాలు, బోధన అనుభవం పరిశీలించారు. బీఎడ్, డిగ్రీ, పీజీ వంటి కళాశాలల్లో పనిచేసే బోధకుల విద్యార్హతలు నెట్, ఏపీసెట్, డాక్టరేట్‌లు ఉండాలన్నారు. విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఆయన వెంట రిజస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు, ప్రిన్సిపాల్ పీ చిరంజీవులు ఉన్నారు.

ఎస్‌డీపీ నిధుల పనులు వేగవంతం చేయండి

- కలెక్టరు ధనుంజయరెడ్డి



మాట్లాడుతున్న కలెక్టరు ధనుంజయరెడ్డి

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ (స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ప్యాకేజీ) నిధులతో చేపట్టిన పనులు సకాలంతో పూర్తి చేయాలని కలెక్టరు కే ధనుంజయరెడ్డి అధికారులకు ఆదేశించారు. తన చాంబర్‌లో శుక్రవారం సంబంధిత శాఖాధికారులతో ఆయన మాట్లాడారు. సకాలంలో ఈ నిధులు వినియోగించుకోకపోతే వెనుతిరిగే ప్రమాదం ఉందని, కొత్తగా రావాల్సిన నిధుల విడుదలకు ఇబ్బందిగా మారుతుందని సూచించారు. జిల్లాలో 3,683 పనులు మంజూరు చేయగా, వాటిలో ఇప్పటి వరకు 1,439 పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులు ప్రారంభం కాకపోవడంపై అధికారుల తీరుపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక ప్యాకేజీ నిధులు రూ. 184.77 కోట్లుకుగాను ఇప్పటి వరకు రూ. 106.84 కోట్లు ఖర్చు చేశారని, మిగిలిన పనులు చేయాల్సి ఉందన్నారు. ప్రధానంగా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాలు వెనుకంజలో ఉన్నాయన్నారు. పంచాయతీ రాజ్‌కు రూ. 36కోట్లకుగాను ఇప్పటి వరకు రూ. 21కోట్లు మాత్రమే ఖర్చు చేశాయన్నారు. టెక్కలి, శ్రీకాకుళం డివిజన్ల పరిధిలో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీపీవో ఎం సివరాంనాయకర్, మత్స్యశాఖ ఉప సంచాలకులు బీవీ కృష్ణమూర్తి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్‌ఈ పీ రవి, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు జీ రామారావు, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎం వెంకటేశ్వర్లు, ఏపీఎంఐపీ పీడీ జమదగ్ని పాల్గొన్నారు.

ఎంపీఈఓ పోస్టుల భర్తీకి చర్యలు

- వ్యవసాయ శాఖ జేడీ రామారావు



జేడీ రామారావు

రాజాం రూరల్ : జిల్లాలో 23 ఎంపీఈఓ ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతున్నామని వ్యవసాయశాఖ జేడీ జీ రామారావు తెలిపారు. రాజాంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,38,930 హెక్టార్లకుగాను ఇంత వరకు 1,67,741 హెక్టార్లలో పంటలు సాగుచేస్తున్నారన్నారు. ఈ నెలాఖరుకు 2 లక్షల హెక్టార్లలో వరినాట్లు పూర్తవుతాయని అంచనా వేస్తున్నామన్నారు. ఆగస్టు వరకు 544.9 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇంత వరకు 442 మిల్లీమీటర్ల మాత్రమే నమోదైందని పేర్కొన్నారు. 23 మండలాల్లో అధికంగానూ, ఆమదాలవలస, ఇచ్ఛాపురం, పొందూరు, జి.సిగడాం, సోంపేట, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల్లో సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదైందని వెల్లడించారు. కవిటి మండలంలో అత్యల్ప వర్షపాతం నమోదైందన్నారు. ఖరీఫ్‌కు సంబంధించి 27,572 మెట్రిక్ టన్నుల యూరియా, డీఏపీ, పొటాష్ ఎరువులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. టెక్కలి, నందిగాం, ఇచ్ఛాపురం, కోటబొమ్మాళి మండలాల్లో ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి రెండో విడతగా రూ. 14 కోట్లు విడుదలయ్యాయని, వీటి పంపిణీకి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. 2016–17కు సంబంధించి 18,019 మంది రైతులకు రూ. 6.55 కోట్ల కరువు సహాయం మంజూరైందని, రూ. 6.02 కోట్లు బిల్లులు ట్రెజరీకి పంపించామని తెలిపారు. రుణఅర్హత పత్రాలకు సంబంధించి 19 వేల లక్ష్యంకాగా ఇంత వరకు 16,573 మంది కౌలు రైతులకు పత్రాలు అందజేశామన్నారు. 1001, 1078, సాయిల్ హెల్త్ కార్డుల్లో జింకు లోపం ఉన్న పొలాలకు 1,300 మెట్రిక్ టన్నులకుగాను ఇంత వరకు 829 మెట్రిక్ టన్నులు జింకు సల్ఫేట్ సరఫరా చేశామని వివరించారు.

భర్తలకు తలొగ్గి పాలనకు దూరంగా స్త్రీలు



రిసోర్సు పర్సన్ రమణమూర్తి

కాశీబుగ్గ: ఎన్నికల్లో గెలుపొందిన స్త్రీలు తమ భర్తలకు తలొగ్గి పరిపాలనలో పాలుపంచుకోకుండా స్త్రీ ఔన్నత్యానికి తూట్లు పొడుస్తున్నారని, స్టేట్ రిసోర్సు పర్సన్ కొమ్మ రమణమూర్తి తెలిపారు. స్త్రీలు పరిపాలన విభాగంలో శక్తివంతంగా ఉంటే పటిష్టమైన సమాజం తయారవుతుందన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని మండల స్థాయి జండర్ ట్రైనింగ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం ఆర్థిక సహకారంతో మండలానికి 10 మంది చొప్పున ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఇస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎంపీటీసీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, మహిళా సమాఖ్య, సీఆర్‌పీలకు శిక్షణ పొందారన్నారు. వీరంతా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి పంచాయతీ సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు సమానత్వం కోసం లింగ బేధాలు లేకుండా వివరించాలన్నారు. ఎంపీడీఓ పైల సూర్యనారాయణ ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఎం ప్రసాదరావు, బొంగు సత్యం, కద్దాల ఈశ్వరరావు, కేవీ లక్ష్మి, ఎస్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యం అవసరం

ప్రజల్లో చైతన్యంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వ్యక్తిగత పారిశుద్ధ్యం, శతశాతం పిల్లలు పాఠశాలల్లో చేరటం, బాల్య వివాహాల శాశ్వత నిర్మూలన వంటి అంశాలు కీలకం. యువజన సంఘాలు గ్రామాల్లో ప్రజాచైతన్యానికి ఉపయోగపడతాయి. ప్రతి గ్రామంలో కనీసం ఒక్క యువజన సంఘం అయినా అవసరం.

– జంబేశ్వరరావు, తూర్పుగోదావరి

సేవాదృక్పథం అవసరం



యువతలో సేవా దృక్పథం అవసరం. అప్పుడే గ్రామాలు ప్రగతి పథకంలో నడుస్తాయి. గ్రామాల్లో ప్రధాన సమస్యలు గుర్తించాలి. వాటిని ప్రజలు పరిష్కరించుకునే అవకాశం చాలా వరకు ఉంటుంది. లేదంటే అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లవచ్చు. ప్రజా చైతన్యం, మన గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న తపన ఉన్నప్పుడే ప్రగతి సాధ్యం అవుతుంది.

– ఆర్.మురళీ, విజయనగరం

శిక్షణలో యువ స్వచ్ఛంద కార్యకర్తలు



విద్య కీలకం



గ్రామాల్లో అభివృద్ధికి విద్యకీలకం. గ్రామంలో డ్రాపౌట్ విద్యారులు లేకుండా పాఠశాలకు వెళ్లాలి. ప్రజాభాగస్వామ్యంలో పాఠశాలలు కూడా ప్రగతిపథంలో నడుస్తాయి. ప్రతి ఒక్కరూ పాఠశాల విద్య, ఉన్నత విద్య చదివేలా ప్రోత్సహించాలి. అప్పుడే పారిశుద్ధ్యంలో ప్రగతి, మూఢనమ్మకాల నుంచి విముక్తి వంటివి సాధ్యమవుతాయి.

– పి.కల్పన, విజయనగరం

యువతలో క్రమశిక్షణ ఉండాలి



ప్రస్తుతం గ్రామంతో యువతకు సంబంధాలు ఉండటం లేదు. సామాజిక మాధ్యమాల ద్వారా మంచిని ప్రచారం చేయవచ్చు. యువజన సంఘాలు ఏర్పాటుచేసి, గ్రూపుల్లో మంచి సమాచారం ప్రచారం చేయవచ్చు. గ్రామ సమస్యకు ప్రధాన కారణం గుర్తిస్తే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది.

– జి.గౌరమ్మ, తూర్పుగోదావరి

సమష్టి కృషితో అభివృద్ధి

గ్రామాల ప్రగతిలో యువత కీలకం. సామూహికంగా యువత చేయి కలిపితే ఆ గ్రామాల్లో ప్రగతి సాధ్యమవుతుంది. సేవా కార్యక్రమాల నిర్వహణతో చాలా మందికి ప్రయోజనం కలుగుతుంది. ప్రజా చైతన్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో యువతే కీలకం. యువత సమష్టి కృషితో గ్రామాలు అభివృద్ధి చెందుతాయి.

– కేవీ రమణ, నెహ్రూయువ కేంద్రం జిల్లా సమన్వయ కర్త

- గ్రామాభివృద్ధిలో కీలకంగా యువజన సంఘాలు
- జాతీయ యువ స్వచ్ఛంద కార్యకర్తలకు శిక్షణ
- 15 రోజుల పాటు పలు అంశాల్లో తర్ఫీదు

చైతన్య సారథులు

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామాభివృద్ధిలో యువత ఎంతో కీలకం. గ్రామాల్లో విద్యావంతులైన యువత.. యువజన సంఘాల ఏర్పాటు ద్వారా అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, ప్రజా చైతన్యానికి కృషిచేస్తే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతాయి. గతంలో యువజన సంఘాలు గ్రామాల్లో అత్యంత కీలకంగా వ్యవహరించేవి. ప్రస్తుతం యువజన సంఘాలు తగ్గుతున్నాయి. దీంతో యువతలో ఈ అంశాలపై అవగాహన కల్పించి.. వీరి ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, నెహ్రూ యువకేంద్రాలు నడుం బిగించాయి. ఆసక్తిగల యువతను ఎంపికచేసి శిక్షణ ఇస్తున్నాయి.

తపన, అంకితభావమే ముఖ్యం

శ్రీకాకుళం జిల్లాలో గతంలో 1500 నుంచి 2000 వరకు యువజన సంఘాలు ఉండేవి ప్రస్తుతం 300 వరకు మా త్ర మే ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, నెహ్రూ యువకేంద్రాలు చర్యలు తీ సుకుంటున్నాయి. ప్రస్తుతం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, యానాం ప్రాంతాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించాయి. సమాజ సేవ చేయాలన్న తపన, ఉత్సాహం, అంకితభావం ఉన్న 120 మందిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నాయి. చిలకపాలెం శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువ స్వచ్ఛంద కార్యకర్తల శిక్షణ ఈ నెల 6 నుంచి జరుగుతోంది. 15 రోజుల పాటు యువ స్వచ్ఛంద కార్యకర్తలకు పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఏడాది పాటు వీరు పని చేస్తారు. పనితీరు ఆధారంగా ఇంకొన్నాళ్లు అవకాశం కల్పి స్తారు. నెలకి గౌరవ వేతనంగా రూ. 5000 వరకు అందజేస్తారు.

ఏమేం చేయాలి..

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలి. పారిశుద్ధ్యం, ఆరోగ్యంపై అవగాహన పెంచాలి. స్థానిక సంస్థల్లో యువత భాగస్వామ్యం పెరిగేలా కృషిచేయాలి. పేదరిక నిర్మూలనతో పాటు చేయటం, అర్హులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పర్యవేక్షించాలి. అందరికీ విద్య అందించటం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలు వంటి అంశాలపై చైతన్యం కల్పించాలి. వీటితో పాటు ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనే అంశంపైనా వీరికి శిక్షణ ఇస్తున్నారు.

జియ్యన్నపేటలో అంటరానితనం

- బీసీ వీధికి దళిత వీధికి మధ్య గోడ
- కేఎన్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకర్‌రావు

కోటబొమ్మాళి: స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేటలో అంటరానితనం కొనసాగుతోందని కేఎన్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకర్‌రావు ఆరోపించారు. దీనిపై స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామంలో దళిత వీధికి, బీసీ వీధికి మధ్య నిర్మించిన గోడ ఇప్పటికీ ఉందని వివరించారు. దళితుల ముఖం బీసీలకు కనిపించకూడదనే ఇలా నిర్మించారని పేర్కొన్నారు. దళితులకు ప్రభుత్వం ఇచ్చిన డీ పట్టా భూములను బీసీలు ఆక్రమించుకున్నారని, ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్య మన్నారు. దీనిపై స్థానిక తహసీల్దార్‌తో ప్రస్తావించగా దర్యాప్తు చేయిస్తామన్నారు.

ఆశతో కట్టిన సొమ్మును తన్నుకుపోయారు

జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు రెడ్డి శాంతి



రెడ్డి శాంతి

శ్రీకాకుళం అర్బన్: అగ్రిగోల్డ్ యాజమాన్యం మాటలు నమ్మి సామాన్య, పేద ప్రజలు అధిక మొత్తంలో ఆ సంస్థలో పెట్టుబడులు పెట్టారని జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు రెడ్డి శాంతి అన్నారు. అవసరానికి ఆదుకుంటారన్న ఆశతో కట్టిన సొమ్మును గెద్దల్లా తన్నుకుపోయారని ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనను విడుదలచేశారు. బడుగు, బలహీన వర్గాలవారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 9 అగ్రిగోల్డ్ శాఖల కార్యాలయాల్లో 70 వేల మంది ఏజెంట్లతో, 5 లక్షల మంది ఖాతాదారులకు చెందిన సుమారు రూ.500 కోట్లు ఆ సంస్థలో దాచుకున్నారన్నారు. సకాలంలో డబ్బులు అందక కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారన్నారు. చనిపోయిన వారికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తానన్న చంద్రబాబు, మంత్రులు, ఐఏఎస్ అధికారులు నేడు బాధితుల విషయంలో నోరు మెదపడం లేదని విమర్శించారు. అగ్రిగోల్డ్ సంస్థలో ఉన్న ఆస్తులను అమ్మి బాధితులకు పంచిపెట్టే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమా ండ్ చేశారు.

8 రాష్ట్రాలకు చెందిన 40 లక్షల మంది ఖాతాదా రులకు అన్యాయం జరిగిందన్నా రు. అగ్రిగోల్డ్ యాజమాన్యంతో రాష్ట్ర మంత్రి పత్తిపాటి పుల్లారావు, కేంద్రంలో మంత్రి ఒకరు కుమ్మక్కై షేర్లు బదలాయించుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుయుక్తులతో అగ్రిగోల్డ్ బాధితులను పట్టించుకోకుండా తెలుగుదేశం నాయకులకు వత్తాసుపలుకుతున్నారని విమర్శించారు. అనేక రకాలుగా బాధితులు నిరసన తెలియజేస్తున్నా ప్రభుత్వం ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తోందన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరగని పక్షంలో వచ్చే ఎన్నికల్లో బాధితులు ఓట్లతో బుద్ధిచెబుతారని పేర్కొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలతో శుద్ధి

శ్రీకాకుళం అర్బన్: స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియం సమీపంలోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో పాలతో శుద్ధి చేసి నివాళులు అర్పించారు. మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీలపై అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఓటుతో గెలిచి తెలుగుదేశం పార్టీకి అమ్ముడుపోయారని ధ్వజమెత్తారు. దళితులపై మంత్రి చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇందుకు మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని హెచ్చరించారు. మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు అన్యాయం జరిగితే ఊరుకునేదిలేదని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పుడ్ కమిటీ సభ్యులు పొన్నాడ రుషేశ్వరరావు, యజ్జల గురుమూర్తి, ఆర్.రామారావు, ఎన్.శ్రీనివాసరావు, ఎన్.ముకుందరావు, ఎం.సూర్యనారాయణ, నాగపండు, రాజారావు, శంకరరావు, ఎం.మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

24నుంచి వీఆర్‌ఏల నిరాహార దీక్షలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): గ్రామ రెవెన్యూ సహాయకులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇప్పుడు దానిని గాలికొదిలేయడం సరికాదని వీఆర్‌ఏ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.అప్పలస్వామి మండిపడ్డారు. శ్రీకాకుళం నగరంలో సీపీఎం కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏలకు 75 శాతం ప్రమోషన్లు ఇస్తామని, సీసీఎల్‌ఏ అధికారులు గానీ నోరు మెదపకపోవడం దారుణమన్నారు. పలు సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు ఈ నెల 24నుంచి విజయవాడలో అలంకార్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామన్నారు. తెలంగాణ సీఎం స్వయంగా వీఆర్‌ఏల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు కనీసం సమస్యలు వినే పరిస్థితిలో లేకపోవడం దారుణమన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి డి.గోవిందరావు, వీఆఏర్‌ఏ సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్.నీలయ్య, సి.హెచ్ రామరాజు పాల్గొన్నారు.

20న జాతీయ సార్వత్రిక ప్రాథమిక అక్షరాస్యత పరీక్ష

శ్రీకాకుళం సిటీ: జాతీయ సార్వత్రిక ప్రాథమిక అక్షరాస్యతా పరీక్షను జిల్లాలో ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్నట్లు వయోజన విద్యా ఉపసంచాలకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో నిర్వహించిన ఎస్ఐఓఎస్ పరీక్షకు హాజరుకాని వారికి, ఎస్ఐఓఎస్ పరీక్షలో 'సీ' గ్రేడ్ వచ్చిన వారికి ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సాక్షరాభారత్ కార్యక్రమం ద్వారా 39,057 మంది ఈ పరీక్షకు హాజరవుతారని తెలిపారు. ఈ పరీక్షలో చదవడం, రాయడం, సంఖ్యా పరిజ్ఞానం పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి అక్షరాస్యతా సర్టిఫికెట్‌ను అందజేస్తామన్నారు. జిల్లాలో 1099 గ్రామ పంచాయతీల్లో దీనిని నిర్వహిస్తున్నామని, 20వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులు గ్రామ కో-ఆర్డినేటర్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని హాల్‌టికెట్ పొంది పరీక్షకు హాజరుకావాల్సి ఉందన్నారు. జిల్లాలో 38 మండలాల నుంచి 39,057 మంది పరీక్షకు హాజరు కానున్నారన్నారు.

'అర్హులకే పీఎంఏవై ఇళ్లు కేటాయించాలి'



కలెక్టరుకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా జిల్లాకు వచ్చిన ఇళ్లను అర్హులైన పేదలకు అందజేయాలని, మండలాలవారీగా ఎంపిక చేసిన వారికి జాబితాలు అందజేయాలని బీజేపీ ప్రతినిధులు శుక్రవారం కలెక్టర్ కె.ధనుంజయరెడ్డిని ఆయన చాంబర్‌లో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ పథకం కింద జిల్లాకు వచ్చిన ఇళ్లు తీర ప్రాంతాల వాసులకు, సమస్య ప్రాంతాల్లో ఉన్నవారికి మంజూరు చేయాలన్నారు. వజ్రపుకొత్తూరు మండలంలోని హుక్కుపేట, మంచినీల్ల పేట తదితర గ్రామాలకు మంజూరుచేయాలని కోరారు. కలెక్టరును కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, మాజీ పార్లమెంటు సభ్యులు కణితి విశ్వనాథం, బీజేపీ జిల్లా అధ్యక్షులు దుప్పల రవీంద్ర, అల్లు మల్లేశ్వరరావు, అట్టాడ రవిబాబ్జీ, ఎస్వి రమణమూర్తి, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

శ్రీకాకుళం అర్బన్: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అఖిలభారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద శుక్రవారం కూడా తపాలా ఉద్యోగుల సమ్మె కొనసాగింది. జిల్లాలో 80 శాతం మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారన్నారు. జిల్లాలో 426 బ్రాంచ్ కార్యాలయాలు, 65 సబ్ పోస్టాఫీసులు, 3 ప్రధాన ఫోస్టాఫీసులు ఉన్నాయని.. అందులో 568 మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. వీరి వేతనాలు, రిటైర్‌మెంట్ సౌకర్యాలు, కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టులో పొందుపరిచిన వాటిని తక్షమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.సోమేశ్వరరావు, జిల్లా కైడిట్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ప్రసాదరావు, జిల్లా ట్రెజరర్ ఎన్‌ప్రియత్రో, ఆమదాలవలస బ్రాంచ్ అధ్యక్షుడు ఎ.ప్రవీణ్‌కుమార్, నర్శింహమూర్తి, కె.వి. రత్నం, రాము, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

శ్రీకాకుళం సిటీ: నగరంలో బెరివానిపేటలో నివాసం ఉంటున్న ఎ.దుర్గారావు (65) మృతి చెందినట్లు మృతుడి భార్య రాజులమ్మ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని రెండో పట్టణ సీఐ టి.తిరుపతిరావు తెలిపారు. దుర్గారావు గతంలో రైల్వేలో పనిచేశారని, అనంతరం తాగుడు అలవాటైందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంటివద్ద కాలువ దగ్గర పడిపోగా.. కిమ్స్‌లో చేర్చారని వివరించారు. శ్రీకాకుళం డీఎస్పీ కె.భార్గవరావు నాయుడు సంఘటనా స్థలానికి వెళ్లి దుర్గారావు మృతిపై శుక్రవారం ఆరాతీసినట్లు స్థానికులు పేర్కొన్నారు.

సమాజ అభివృద్ధిలో యువతే కీలకం

ఎచ్చెర్ల క్యాంపస్: సమాజ అభివృద్ధిలో యువతే కీలకమని ప్రముఖ పారిశ్రామిక వేత్త యార్లగడ్డ గీతాశ్రీకాంత్ అన్నా రు. చిలకపాలెం సమీపంలోని శ్రీశివాని ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జాతీయ యువజన స్వచ్ఛంద కార్యకర్తల శిక్షణ తరగతులకు శుక్రవారం రిసోర్సు పర్సన్‌గా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతలో చైతన్యం వస్తే సమాజంలో చైతన్యం వస్తుందని అన్నారు. గ్రామాల్లో సమస్యలు గుర్తించి, వాటిని అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లటంలో యువత క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలు ప్రగతి పథంలో పయనించాలంటే మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. ఎన్‌వైకే సూపర్‌వైజర్ శీరపు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా



డాన్స్ చేస్తున్న విద్యార్థులు



కార్యక్రమంలో యువతుల సందడి



డాన్స్ చేస్తున్న విద్యార్థినులు

- ఆకట్టుకున్న ఎస్‌వీఎస్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు
- సాంస్కృతిక నృత్యాలతో అదరగొట్టిన విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని శ్రీ వెంకట శ్రీనివాస (ఎస్‌వీఎస్) డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగాయి. సినీ గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహూతులను అలరించాయి. ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఏర్పాటుచేశారు. కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ.. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఈ వేడుకలను నిర్వహించారు. తాజా సినిమా పాటలతోపాటు పాత, ప్రైవేటు, డీజే రీమిక్స్ పాటలకు చేసిన నృత్యాలు ఆహూతులను కట్టిపడేశారు. గ్రూప్ సాంగ్స్‌కు చేసిన నృత్యాలు మంత్రముగ్ధులను చేశారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సీహెచ్ వెంకట్, డైరెక్టర్ బి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ కళాశాల ప్రగతి, సాధించిన ఫలితాలను వివరిస్తు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జీజే గాంధీ, రాజేష్, కుమారస్వామి, రమణారావు, కుసుమ లక్ష్మి, ఇందు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'వంశధార' ఫైళ్లకు రక్షణ కరువు

- వర్షానికి కారిపోతున్న వంశధార కార్యాలయ భవనం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):

జిల్లాలో రైతులకు జీవధార వంశధార ఈ ప్రాజెక్టు పనులకు కోట్లు నిధులు వెచ్చించి పనులు చేస్తున్నారు. అందుకు సంబంధించిన విలువైన పత్రాలు చాలా భద్రంగా ఉంచాల్సిన పరిస్థితి. కానీ వంశధార సర్కిల్ కార్యాలయంలో పరిస్థితి అందుకు భిన్నం. చిన్న చినుకు పడితే కార్యాలయం అంతా కారిపోతుంది. దీనితో అక్కడ ఫైళ్లు తడిచి ముద్దయి పనికిరాకుండా పోతున్నాయి. వంశధార కార్యాలయాన్ని నడిపించే అధికారి అటు వాల్తెరు ఇరిగేషన్ సర్కిల్‌లో పూర్తి బాధ్యతలు చేపడుతూ, బొబ్బిలి సర్కిల్‌కు, వంశధార సర్కిల్‌కు అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

వంశధార రిజర్వాయర్ పనులు పూర్తిచేసేందుకు దృఢ నిశ్చయంతో ఉన్నా పూర్తిస్థాయి అధికారులను నియమించడం లేదు. దీంతో వంశధార సర్కిల్ కార్యాలయంలో ఫైళ్లు తడిచిపోతున్నా, మిగిలిన సిబ్బంది వస్తున్నా రాకపోయినా, కావాల్సిన సమాచారం ఇవ్వకపోయినా అడిగే నాథుడే కనిపించడం లేదు. విలువైన, కీలకమైన ఫైళ్లన్నీ నీటి పాలవుతున్నాయి.



కార్యాలయంలో విలువైన ఫైళ్లు

చేతుల పరిశుభ్రతపై అవగాహన



పాఠశాలలోని విద్యార్థులు

శ్రీకాకుళం సిటీ: రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్థానిక యంబాడవీధి ఎంఎల్‌ఈ స్కూల్‌లో విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, బి.కామేశ్వరి, వై.శ్రుతి, రెడ్‌క్రాస్ సిబ్బంది సీహెచ్ జగన్నాథరావు, పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణశోభ

శ్రీకాకుళం సిటీ: నగరంలోని పలు ఆలయాల్లో శ్రావణశోభ కనిపించింది. శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. పాతశ్రీకాకుళంలో శ్రీసంతోషిమాత ఆలయంలో అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేశారు. కలెక్టర్ బంగ్లా సమీపంలోని శ్రీధర్మశాస్త్రా దేవాలయంలో ఆలయ అర్చకులు వేదుల శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నందికేశ్వరరావు, అయ్యప్ప శ్రీనివాస్, మహిళా భక్తులు పాల్గొన్నారు. నానుబాలవీధిలో విజయదుర్గా అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరించారు. అర్చకులు ఆరవెల్లి సూర్యనారయణ, ఫనీంద్రశర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నాగావలి నదీతీరాన ఉన్న శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు బాస్కరభట్ల ప్రశాంత్‌శర్మ ఆద్వర్యంలో అమ్మవారికి కుంకుమపూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ గౌరవ అద్యక్షులు ల్ నందికేశ్వరరావు, అద్యక్ష, కార్యదర్సులు నల్ల అప్పారావు, బెహరా నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు. గుజరాతీపేటలో దేవీపీఠంలో శ్రీరాజరాజేశ్వరి లలితా మహా త్రిపురసుందరి దేవి అమ్మవారికి దైవజ్ఞ పెంటారామచంద్ర శేఖరశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. రామలక్ష్మణజంక్షన్‌వద్దగల దుర్గామహాలక్ష్మి దేవాలయంలో లక్ష్మీదేవి అమ్మవారికి అర్చకులు తెన్నెటి సునీన్‌శర్మ ఆధ్వర్యంలో విశేషపూజలు జరిగాయి. గుడివీదిలో శ్రీఉమారుద్రకోటేశ్వరస్వామి వారి ఆలయంలో, చిన్నబజారులో శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో లక్ష్మీదేవికి ఆలయ అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు. నారాయణతిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారికి అర్చకులు గురుగుబిల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విశేషపూజలను నిర్వహించారు



బలగ అయ్యప్ప ఆలయంలో అమ్మవారికి పూజలు



శ్రావణమాస పూజల్లో మహిళా భక్తులు

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో
ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సాక్షి సంప్రదించవలసిన నెంబర్లు
9705444216
9505642111
టోల్ ఫ్రీ నెం. 1800 270 1083 (7AM to 8 PM)

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.





మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్
16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫి అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
Also Find General Essays,
General Knowledge and Jobs
సాక్షి SAKSHI EDUCATION
Get it on GOOGLE PLAY
Available for Windows Phone
www.sakshieducation.com

The synonym of Evidence is:



K. Lalitha Bai

Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



శ్రీకాకుళం | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

నిశ్చల చిత్రాలు..

సజీవ రూపాలు


ప్రకృతి ఒడిలో..



వంద మాటల్లో వ్యక్తపరచలేని భావాన్ని చక్కగా చెప్పడం ఫొటోకే సాధ్యం. జీవితంలోని మధుర స్మృతులకు సజీవ రూపాలు ఈ చిత్రాలు. అద్భుత ఘటనలు, విషాద సన్నివేశాలు, ఆనంద క్షణాలు, మధుర జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు.. ఇలా ఏదైనా పదిలంగా దాచేది ఫొటో మాత్రమేనన్నది అక్షర సత్యం. అటువంటి అద్భుత చిత్రాలను అంతే అద్భుతంగా తీయడం ఒక కళే. సహజత్వం ఉట్టిపడేలా ఫొటోలు తీయడం నేర్పరితనం! ఆగస్టు 19న 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'. ఈ సందర్భంగా కొందరు తమ కెమెరాలో బంధించిన సజీవ రూపాలే ఈ దృశ్యాలు!!

-ఇచ్ఛాపురం రూరల్ / శ్రీకాకుళం ఫొటోగ్రాఫర్ / రాజాం




బరువే బాధ్యత


ప్రేమతో అమ్మ..


మెరుపు సందేశం

ఎంత ఉల్లాసమో..




మాట నీటి.. బాట నాది

కనువిందు చేసిన సీతాకోక చిలుక




ప్ర'జల' బాధలు

చిరుజల్లు.. హరివిల్లు

చిరుజల్లులు కురిసేవేళ.. సాయం సంధ్యా సమయాన.. హరివిల్లు ఆకాశంలో కనువిందు చేసింది. సప్తవర్ణాలతో సందడి చేసింది. శుక్రవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షం సాయంత్రానికి కొద్దిసేపు తెరిపినిచ్చింది. ఆ సమయంలో తూర్పున ఇంద్రధనస్సు కొద్దిసేపు ఆహ్లాదపరిచింది.

- మందస


ఆకాశంలో కనివిందు చేసిన హరివిల్లు

రెప్పలపై కళ్లు.. గొడుగు ఆకృతి

మండలంలోని పూండిలో సీతాకోక చిలుక కనువిందు చేసింది. అందమైన ఆకృతితో రెప్పలపై రెండు కళ్లు ఉండడంతో పాటు గొడుగు, కాగితం పువ్వులా కనిపించడంతో చిన్నారులంతా ఆసక్తిగా తిలకించారు. శుక్రవారం ఓ ప్రైవేటు పాఠశాలలో దీనిని గుర్తించారు. ఇలాంటివి చాలా అరుదుగా కనిపిస్తాయని జంతుశాస్త్ర అధ్యాపకులు చెబుతున్నారు.

-వజ్రపుకొత్తూరు

జిల్లాలో దళితులకు 937 ఎకరాలు గుర్తించాం

- ప్రత్యేక తహసీల్దారు గరికివాడు


దళితుల భూ వివరాలు వెల్లడిస్తున్న ప్రత్యేక తహసీల్దారు గరికివాడు

ఇచ్ఛాపురం రూరల్: దళితులకు భూ పంపిణీ చేసేందుకు జిల్లాలో ఇప్పటి వరకు 937 ఎకరాలు గుర్తించామని జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రత్యేక తహసీల్దారు లింగాల గరికివాడు తెలిపారు. మండలంలోని బాలకృష్ణాపురం వద్ద దళితులకు కావాల్సిన భూములను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇక్కడ 130 ఎకరాలు గుర్తించామన్నారు. దీనికి సంబంధిత రైతులు సైతం ముందు కొచ్చినప్పటికీ భూవివాదాలు ఉండటంతో 26 ఎకరాలకు మాత్రమే రికార్డులు ఉన్నట్లు తెలిపారు. ఆయా మండలాల్లో భూములు అమ్మేందుకు రైతులు ముందుకొస్తే రెండు పంటల పల్లం భూమి ఎకరాకు రూ. 15 లక్షల వరకు, మెట్ట భూమికి రూ. 6 లక్షల వరకు చెల్లిస్తుందన్నారు. వ్యవసాయ యోగ్యం కాని దళితుల భూముల అభివృద్ధికి ఎకరాకు రూ. 10 వేల వరకు సహాయం చేస్తుందని తెలిపారు. ఆయన వెంట తహసీల్దారు కార్యాలయం సూపరింటెండెంట్ మురళీకృష్ణ ఉన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శిగా వేణుగోపాల్

- మరోసారి తీర్మానించిన సంఘ ప్రతినిధులు
- ఉపాధ్యక్షుడిగా రాజ్‌కుమార్

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ వేణుగోపాలరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ రిజల్యూషన్ తీర్మానించింది. ఈ సమాచారాన్ని రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు, జిల్లా క్రీడాప్రాధికార సంస్థకు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్‌కు చేరవేసింది. రాజ్‌కుమార్ 'రాజీ'నామా! ప్రధాన శీర్షికన ఈనెల 17వ తేదీన సాక్షిలో ప్రచురితమైన కథనానికి అసోసియేషన్ ముఖ్య ప్రతినిధులు స్పందించారు. సమావేశాన్ని ఏర్పాటుచేసి కార్యదర్శిపై స్పష్టత ఇచ్చారు. రెండు దశాబ్దాలగా జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు సేవలందిస్తూ.. రెండున్నరేళ్లగా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన పి.రాజ్‌కుమార్‌ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

పూర్వవైభవం తీసుకురండి: డీఎస్‌డీఓ

శుక్రవారం జిల్లా క్రీడాప్రాధికార సంస్థకు కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం వచ్చిన సీహెచ్ వేణుగోపాలరావును డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్ అభినందించారు. స్కూల్‌గేమ్స్‌లో బాల్ బ్యాడ్మింటన్‌కు మళ్లీ చోటు కల్పించడంతోపాటు ఈ క్రీడకు పూర్వవైభవాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.


వేణుగోపాల్‌ను అభినందిస్తున్న శ్రీనివాస్, పక్కనే రాజ్‌కుమార్

ప్రత్యేక సదస్సుకు దరఖాస్తులు ఆహ్వానం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రత్యేక అవసరాల పిల్లల పెంపక నైపుణ్యంపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సుకు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు సుబ్రహ్మణ్యం తెలిపారు. సెప్టెంబరు 11 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం యూనివర్సిటీలో జరుగుతుందని వివరించారు. ప్రత్యేక అవసరాల పిల్లల బోధన సిబ్బంది, ఉపాధ్యాయులు 30 మందికి మాత్రమే శిక్షణకు అవకాశం ఉంటుందన్నారు. ప్రాధాన్యతా క్రమంలో 30 మందిని ఎంపిక చేస్తామన్నారు. పూర్తి వివరాలు వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు.

మానసిక ఉల్లాసానికి కళలు దోహదం

- కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి

శ్రీకాకుళం సిటీ: మానసిక ఉల్లాసానికి కళలు దోహదపడతాయని కలెక్టర్ కె ధనుంజయరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక బాపూజీ కళామందిరంలో సంప్రదాయం సంస్థ వేసవి శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతుల ద్వారా కళారూపాలు నేర్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయం సంస్థలకు ఏర్పాటు చేసిన స్థలంలో శిబిరం నిర్వహణకు అవసరమైయ్యే నిధులు మంజూరు చేసి వచ్చే ఏడాది నుంచి అమలులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, పర్యటకశాఖ అధికారి ఎన్.నారాయణరావు, సంప్రదాయం సంచాలకులు స్వాతీ సోమనాథ్, వి.జగన్నాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

శ్రీకాకుళం । శనివారం । ఆగస్టు । 19 । 2017 సాక్షి

అద్గది సంగతి..!

సాక్షి ఫోకస్

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. దాదాపు ప్రతి మండలంలోనూ శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలు కనిపిస్తున్నాయి. సర్కారు పాఠశాలలు మొదలుకుని ప్రభుత్వ కార్యాలయాల వరకు అన్నీ ఒకే తీరున దర్శనమిస్తున్నాయి. ఈ మధ్యనే ఓ పాఠశాల పైకప్పు కుప్పకూలిపోవడంతో ఈ భవనాలపై కూడా విద్యార్థులు, ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వానలు పడుతుండడంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. కాసింత వానకే పెచ్చులూడుతున్నాయని, కొన్ని భవనాలు కారిపోతున్నాయని ఇలాంటి భవనాల్లో ఎలా పనిచేసేదని వారు ప్రశ్నిస్తున్నారు.



కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న లోహరిబంద-కొత్తూరు పాఠశాల భవనం

55 మందికి ఒకటే భవనం

మందస: మందస మండలంలోని లోహరిబంద పంచాయతీలోని కొత్తూరు(ఎన్ఎల్) పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఎక్కువ మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో రెండు భవనాలుండగా, ఒక భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఉన్న ఒక్క భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. కొత్తూరు(నియర్ లోహరిబంద) పాఠశాలలో 55 మంది విద్యార్థులు చదువుతుండగా, ప్రధానోపాధ్యాయుడు మజ్జి కుమారస్వామితో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. 1990లో నిర్మించిన ఈ భవనం శ్లాబ్ ప్రస్తుతం పెచ్చులూడిపోతోంది. పైకప్పు నుంచి కొద్ది, కొద్దిగా సిమెంట్ ముక్కలు ఊడిపోయి, విద్యార్థుల తలలపై పడుతున్నాయి. అంతేకాదు, పాఠశాల ఒక మూల వైపు పైకప్పు నుంచి నీరు కారిపోతుండడంతో గది లో నీరు చేరి, విద్యార్థులు కూర్చోవడానికి వీల్లేకుండా పోతోంది. దీంతో ఉన్న ఒక్క భవనంలోనే 55 మందికి పాఠాలు చెప్పాల్సి వస్తోంది. ప్రమాదాలు జరిగితే నానా హడావుడి సృష్టించే అధికారులు ఇలాంటి భవనాలపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



శిథిలావస్థలో సీతంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం

భయం.. భయం

సీతంపేట: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ మొత్తం 45 మంది విద్యార్థులు ఉన్నారు. ఐదు తరగతి గదులు ఉన్నప్పటికీ కొన్ని వాన వస్తే కారిపోతున్నాయి. గదులు కూడా శిథిలావస్థలో ఉండడంతో విద్యార్థులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. శిలిగాం, తోరికవలస, స్థానిక ఏపీఆర్ బాలుర పాఠశాలల్లో గదులు సైతం కూలే దిశగా ఉన్నాయి. అలాగే మండల విద్యాశాఖాధికారి, మండల పరిషత్,మండల రెవెన్యూ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయి.

ఎలా పని చేసేది?

పాతపట్నం: పాతపట్నంలో పలు ప్రభుత్వ కార్యాలయ భవనాలు ప్రమాదకరంగా మారాయి. పైకప్పు, గోడలు బీటలు వారి కనిపిస్తున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గదులు కారిపోతుండడంతో విధులు నిర్వహించడానికి సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలోని సీఎస్‌డీటీ గది, కంప్యూటర్ గదులు కారిపోతుండడంతో ఉద్యోగులు భయపడుతున్నారు. ఉప ఖజానా శాఖ కార్యాలయ భవనం వరండా మొ త్తం కారుతోంది. అలాగే మండల పరిషత్, ఆర్అండ్‌బీ, సబ్ రిజిస్ట్రార్, పాత ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయాలు శిథిలావస్థకు చేరాయి.

వర్షంతో కారుతున్న ఉప ఖజానా శాఖ కార్యాలయ భవనం





శిథిలావస్థలో జలుమూరు మండల వ్యవసాయ కార్యాలయం

ఎప్పుడు కూలిపోతుందో..

జలుమూరు: మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇక్కడ వ్యవసాయ కార్యాలయం నిర్మాణం జరిగి 30 ఏళ్లవుతోంది. ఇంతవరకు కనీస మరమ్మతులు చేయలేదు. దీంతో ఇది పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. శ్లాబ్ పెచ్చులూడి ఎప్పుడు పడిపోతుందో తెలీని దుస్థితి నెలకొంది. పౌర సరఫరాల కార్యాయలం, గోడౌన్ కూడా వర్షాలకు కారిపోతోంది. వంశధార డీఈఈ కార్యాలయం, స్థానిక రెవెన్యూ రికార్డుల గదులది కూడా ఇదే పరిస్థితి.

ఏళ్లు గడిచినా..

సోంపేట: మండలంలోని రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకుని ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సోంపేట వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ కార్యాలయాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో విలువైన రికార్డులు భద్ర పరుచుకోవడానికి రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.




శిథిలావస్థలో ఉన్న సోంపేట తహసీల్దార్ కార్యాలయం

ప్రమాదం అంచున

నరసన్నపేట: మండలంలో కొన్ని పాఠశాలలు, మరికొన్ని ప్రభుత్వ భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయి. శిథిలమైన భవనాల్లో పనిచేసేందుకు ఉద్యోగులు, చదువు నేర్చుకొనేందుకు విద్యార్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో బసవలస, గెడ్డవానిపేటల్లో పాఠశాల భవనాలు ఆందోళనకరంగా ఉన్నాయి. బసివలస తరగతి గది మరింత ప్రమాదకరంగా ఉంది. పలు మార్లు నిధులు మంజూరైనా స్థలం లేక పోవడంతో నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. నరసన్నపేట తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయ శాఖ, సబ్ ట్రెజరీ కార్యాలయాలు, దేవాది, ఉర్లాం, మాకివలసల్లో పశువైద్య కేంద్రాలు శిథిలమయ్యాయి. దేవాది, ఉర్లాంలో భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయి. నరసన్నపేటలో బీసీ బాలుర కళాశాల వసతి గృహం వంశధార క్వార్టర్స్‌లో నిర్వహిస్తుండగా ఈ గదులన్నీ ప్రమాదకరంగా ఉన్నాయి.



దేవాది పశువైద్య కేంద్రంలో పగిలిన గోడలు



సంతకవిటిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితి



వంగర మండలం కొప్పరలో బీసీ బాలుర వసతిగృహం దుస్థితి



ఇచ్ఛాపురం రూరల్: శిథిలావస్థకు చేరుకున్న ఇచ్ఛాపురం తహసీల్దార్ కార్యాలయం



నరసన్నపేట బాలుర వసతి గృహంలో ఊడిన శ్లాబ్ పెచ్చులు



శిథిలమైన దేవాది పశువైద్య కేంద్రం

అనుక్షణం ఆందోళనే

రాజాం: రాజాం నియోజకవర్గ కేంద్రంతో పాటు రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లో పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ప్రమాదకరంగా మారాయి. శిథిల భవనాల్లోనే అధికారులు, ఉద్యోగులు కాలం నెట్టుకొస్తున్నారు. రాజాంలో తహసీల్దార్ కార్యాలయం పాత భవనంలో ఉంది. ఈ భవనానికి సంబంధించి పైకప్పు పెంకులు ఊడిపోతున్నాయి. దీంతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్ క్వార్టర్సు కూడా ఇక్కడ శిథిలావస్థలో ఉంది. వంగర మండలంలో తహసీల్దార్ కార్యాలయం, బాలుర వ సతి గృహం ప్రమాదకరంగా మారింది. ఇక్కడ తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి గతంలో భవనానికి సంబంధించి ఓ వైపు కూలిపోగా ఇంతవరకూ పట్టించుకోలేదు. కొప్పర బీసీ బాలుర వసతిగృహం కూడా ప్రమాదకరంగా ఉంది.

ఇక్కడ గోడ కూలిపోయే పరిస్థితి ఉంది. అయినా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రేగిడి మండలంలో తహసీల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. అధికారులు కార్యాలయంలో విధులు నిర్వహించలేక అవస్థలు పడుతున్నారు. సంతకవిటి మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఎమ్మార్సీ కార్యాలయం, పోలీస్ క్వార్టర్సు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇక్కడ పోలీస్ క్వార్టర్సులోకి నేరుగా నీరు వచ్చి చేరుతోంది. పక్కనే ఉన్న కలుపు మొక్కలు, పొదల్లోంచి విషసర్పాలు క్వార్టర్స్‌లోకి చేరుతున్నాయి. ఈ నాలుగు మండలాల్లో పలుచోట్ల ప్రభుత్వ పాఠశాలలు భవనాలు కూడా ప్రమాదకరంగా మారాయి. విద్యార్థులు ఇబ్బందులు పడుతూ కాలం నెట్టుకొస్తున్నారు.



టెక్కలి మండలం బొప్పాయిపురం గ్రామంలో పై కప్పు పెచ్చులూడి భయాందోళన కలిగిస్తున్న ప్రభుత్వ పాఠశాల

బిక్కుబిక్కుమంటూ..


టెక్కలి: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో విద్యార్థులు, సంబంధిత సిబ్బంది బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. డివిజన్ కేంద్రమైన టెక్కలిలో ప్రధానంగా తహసీల్దారు కార్యాలయం, వ్యవసాయ శాఖ ఏఓ కార్యాలయం, డివిజన్ గృహ నిర్మాణ శాఖ కార్యాలయం, డివిజన్ కో ఆపరేటివ్ కార్యాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో, ఆయా సిబ్బంది భయాందోళనతో విధులు నిర్వహిస్తున్నారు. అలాగే టెక్కలి మండలం బొప్పాయిపురం, రామేశ్వరం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. కోటబొమ్మాళిలో వ్యవసాయ శాఖ, వంశధార కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది భయపడుతూనే విధులకు వెళ్తున్నారు. సంతబొమ్మాళి మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని భయాందోళనకు గురిచేస్తోంది. జగన్నాథపురం బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. నందిగాం మండలంలో రెవెన్యూ శాఖకు చెందిన వీఆర్ఓ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఈ భవనాలు ఎప్పుడు కూలిపోతాయోనని ఆందోళన చెందుతున్నారు.



లావేరులో శిథిలావస్థలో ఉన్న పోస్టాఫీసు భవనాల్లోనే విధులు నిర్వహిస్తున్న పోస్టల్ అధికారులు

శిథిల భవనాల్లోనే విధులు

లావేరు: మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయి. ప్రభుత్వం కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టకపోవడంతో సిబ్బంది ఈ భవనాల్లోనే భయపడుతూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. లావేరులో ఉన్న మండల పశువైద్య కేంద్రం భవనాలు, లావేరు పీహెచ్‌సీ భవనాలు, పోస్టాఫీసు, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో కార్యాలయాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. ఏ మాత్రం వర్షం పడినా లావేరులోని ఎంఈఓ, తహసీల్దార్ కార్యాలయాల భవనాలు కారుతున్నాయి. పశువైద్యకేంద్రం కార్యాలయం భవనాలు శ్లాబ్ పైభాగం నుంచి పెచ్చులు ఊడి ఇనుప ఊచలు కనిపిస్తున్నాయి. పీహెచ్‌సీ భవనాలు సైతం బీటలు వారాయి.



లావేరులోని మండల పశువైద్య కేంద్రం కార్యాలయం భవనం శ్లాబ్ నుంచి పెచ్చులు ఊడి పడుతున్న దృశ్యం